THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు. ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథ శాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

32063

శ్రీ మద్భగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 233 FOUNDER DESOPHARAKA K. NAGESWARA RAO. సోమవారం 26-11-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

కొరియా యుద్ధవిరమణ సరిహద్దు స్వరూపంపై అంగీకారం

'ప్రజానీకంలో స్థాయీభావాన్ని ఐక్యతను నిర్మించడం నేడు మన ప్రధాన లక్ష్యం'

'పశ్చిమ రాజ్యాలకు దురాక్రమణ చింత లేదు'

ఉత్తర అట్లాంటిక్ సంధి సమావేశంలో ఈడెన్ ప్రకటన

రోమ్, నవంబరు 24: ప్రాక్పశ్చిమ రాజ్యాల కూటముల బలాబలాలలో హెచ్చుతగ్గులు లేకుండా చేయడానికి, బలం పెంపొందించుకున్న తరువాత సమానంగా ప్రాదేశాలతో రాయబారాలు కొనసాగించడానికి పశ్చిమ రాజ్యాలు పూర్తి రాయబారణ చేస్తున్నవని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ నేడిక్కడ ప్రకటించారు.

అట్లాంటిక్ సంధి రాజ్యాల సమావేశంలో ప్రసంగిస్తూ ఆంథోనీ ఈడెన్ ఇంకా ఇలా చెప్పారు:—"ఇతర దేశాలపై దురాక్రమణకు పూనుకునే తలంపు కానీ, ఇతర ప్రాంతాలను వశపరచుకునే అభిలాష కానీ మాకు లేదు. మా తలంపులలోని నిజానిజాలు తెలుసుకొనగోరినవారు మాతో రాయబారాలు ప్రారంభించవచ్చు. గిందటి యుద్ధానంతరం పశ్చిమరాజ్యాలు ఆయుధ విసర్జనచేసే, సాయుధబలాలను తగ్గించినవి. కాని, కమ్యూనిస్టు రాజ్యాలు అట్టిచర్యలు జరుపలేదు. తత్ఫలితంగానుంగా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడి, గత్యంతరం లేకపోవడం చేత నే పశ్చిమదేశాలు తిరిగి ఆయుధ ధారణకు పూనుకోవలసివచ్చినవి."

ఈ సమావేశానికి 12 దేశాల మంత్రులు హాజరైనారు.

ఎర్నాకులం సభలో నెహ్రూ ఉద్బోధ: తిరువాన్కూర్-కొచ్చిన్‌లో ఎన్నికల ప్రచారం

ఎర్నాకులం, నవంబర్ 24: "మనం ఒక పవిత్రమైన మహాదేశంలోని పౌరులం మన ఆలోచనలు, ప్రవర్తనలూ ఈ పవిత్ర దేశంయొక్క కీర్తిప్రతిష్ఠలకు తగిన పంథాలో వుండాలి. విధ్వంసకర స్వభావాలు దేశాన్ని బలహీనపరుస్తాయి గాని పుష్టిని చేకూర్చలేవు. ప్రజానీకంలో స్థాయీభావాన్ని ఐక్యతినూ నిర్మించటం నేడు మన ప్రధాన లక్ష్యం" అని ప్రధాని పండిట్ నెహ్రూ ఈవేళ ఇక్కడి జరిగిన బహిరంగ సభలో ప్రజానీకాన్ని హెచ్చరించారు.

కొచిన్ – తిరువాన్‌కూర్ సంస్థాన సమాఖ్యంలో, ఎన్నికల ప్రచారానికి ప్రారంభంగా ఎర్నాకులం దర్బారు హాలులో తొలిదాల్గా యేర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధానిజవహర్‌లాల్ నెహ్రూ దేశాన్ని అభ్యుదయ పథాన నడిపించగల యేకైక మహాశక్తి కాంగ్రెస్ ఒక్కటే. యావద్భారతంలోని నలుప్రాంతాల ప్రజలనూ సమీకరించి, సమాకార సంపత్తులనూ వికృతమూనిర్మాణ పజేసి, యథాపూర్వంగా కాంగ్రెస్ ఉజ్వల నైతిక్యంతో వ్యవహరించే లేకపోతే దేశం అధోగతి పాలౌతుంది' అన్నారు.

దర్బారు హాలూచుట్టూవున్న మైదానమూ పరిసరాలలోవున్న మిద్దె మేడలన్నీ ప్రజానీకంతో కిటకిటలాడి పోయాయి. లక్షమంది ప్రజానీకం వున్నారు. నెహ్రూ ప్రసంగించుతున్న 45 నిమిషాలూ నూదిక్కిందబడ్డా వినిపించేటంత నిశ్శబ్దంగా వుంది. ఎండ మండిపోతున్నా జనం మైదానమీద అదే నిరంగా, గంటల తరబడి కూర్చుని నెహ్రూ రాకకోసం నిరీక్షించారు. తాను కాంగ్రెస్ అధ్యక్షపదవి స్వీకరించిన పరిస్థితులనువివరించుతూ నెహ్రూయిలా అన్నారు.

'ఏ పంథాలో కాంగ్రెస్ నడవాలని మనం వాంఛించామో ఆపంథాలో నడవలేదని నాకు తెలుసు: అంతేకాదు చేతి ఆ సంస్థను నక్కలపాలుచేసి పరారీ కావటం చేతిగానితనమని సేవనుకున్నాను. అందుకే కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించి సారథ్యాన్ని స్వయంగా చేతుల్లోకి తీసుకున్నాను. ఎన్ని లోటుపాట్లు వున్నా, ఇప్పటికీ, భారత దేశానికి ఐక్యతను సిద్ధింపజేసి, తత్ఫ్యుదయ పథాన నడిపించుట పోగల ఏకైక మహాసంస్థ కాంగ్రెసు ఒక్కటేనని నేను సంపూర్ణంగా విశ్వసించుతున్నాను.

'కాంగ్రెసు అంటే, ఇకమీరూ, నేనూ, ఇక్కడ కూర్చున్న యీ పదిమందీ, ఏదో ఒక ముఠా—ఇలాంటి భావంచిత మైనదికాదు. కాంగ్రెస్ అంటే యావద్భారతప్రజల ఏకైక మహాద్యమం పురోగమన శీలంగల ఒక మహాశక్తి. దురదృష్ట వశాత్తూ, ఇటీవల కాంగ్రెసుకూ, ప్రజలకూ మధ్యవుండేసన్నిహితత్వం కొంతకొలంగా సన్నగిలిపోయిన మాట వాస్తవమే. అందుకు నేను ఎంతో దురపిల్లుతున్నాను. కాని అట్టి దాన్ని తిరిగి మనం ప్రజ్వలింపజేయాలి గాని నైరాశ్యం పనికిరాదు.

కాంగ్రెస్ భారతి ప్రజల జీవనాడులనుంచి ఆవిర్భవించిన మహాస్వవస్థ. భారతి ప్రజల మహోజ్వల సత్వం.

'కాంగ్రెస్ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ఎన్నికల కార్యక్రమాన్నీ ఒక తీరుగానే నిర్వహించటం సాధ్యపడదని తోచింది. అందుచేత పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ఎన్నికలు

(2-వ పేజీ చూడుడు)

పాన్‌ముంజన్ సంప్రతింపులు ఫలించినట్లు అధికార ప్రకటన

టోకియో, నవంబరు 25: సమితి సైన్యాధికారులకు, కమ్యూనిస్టు సైన్యాధికారులకు ఈరోజున కొరియా యుద్ధవిరమణ సరిహద్దు స్వరూపంపై అంగీకారం కుదిరినది. సరిహద్దులో ఎదకొండు స్థానాలపై ఇంకా విభేదాలున్నవి. కాని ఇవి చాలా స్వల్పమైన అంశాలనీ, సంపూర్ణంగా అంగీకారం కుదిరినట్లేనీ నేడిక్కడ అధికారరీత్యా ప్రకటన జరిగింది.

ఇస్మాయిలియా సంఘర్షణలు

ఈజిప్టు ఆరోపణలు ఖండిస్తూ బ్రిటన్ లేఖ

లండన్, నవంబరు 24: నవంబరు 17, 18 తేదీలలో ఇస్మాయిలియాలో జరిగిన సంఘర్షణల విషయంలో ఈజిప్టు చేసిన ఆరోపణలు ప్రకటనలు "సంపూర్ణంగా నిరాధారమైనవి, కల్పితమైనవి" నని బ్రిటన్ ఈరోజున ఈజిప్టుకు తెలియ పరిచినది. ఆ సంఘర్షణల విషయంలో బ్రిటన్ ఈజిప్టుకు పంపిన రెండవ లేఖఇది.

మధ్య ప్రాచ్యంలోని బ్రిటిష్ సైన్యాలకు సహాయంగా మరి 1,400 మంది బ్రిటిష్ సైనికులు బ్రిటన్ నుండి విమానాలలో సైప్రస్‌కు పంపబడ్డారని తెలుస్తున్నది. వారి రవాణా నేటిరాత్రి ప్రారంభ మౌతుందట.

కెయిరోలోని అమెరికన్ రాయబారి జెఫర్‌సన్ కాఫేరీ ఈరోజున ఈజిప్టు తాత్కాలిక విదేశాంగమంత్రి ఇబ్రహీమ్, ఫరగ్ పాషాతో 50 నిమిషాలసేపు చర్చించారని కెయిరోనుండి వచ్చిన వార్తలో ఉన్నది.

ఈజిప్టుకు పాకిస్తానీలతోడ్పాటు

లాహోరు, నవంబరు 24: కొన్ని వేలమంది లాహోరుపౌరులు నేడిక్కడ సమావేశమై బ్రిటన్‌తో జరుపుతున్న పోరాటంలో పాకిస్తాన్ ప్రజలు సంపూర్ణంగా ఈజిప్టును బలపరుస్తున్నారని ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు. జిన్నా అవామీ ముస్లీలీగు, జమాత్ ఇస్లామీల సంయుక్త యాజమాన్యం క్రింద ఈ సమావేశం జరిగినది.

మధ్యభారత్ కాంగ్రెసువిజయం

ఇందూర్, నవంబరు 24: పైలానా నియోజకవర్గము నుండి మధ్యభారత ఎసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థి జేతాభాగ్గా ఎన్నిక అయినాడు. ఈతడు ఆదివాసి. పోలిస్టు అభ్యర్థి నామినేషన్లు నిరాకరించి ఈయన ఎన్నిక అయినట్లు రిటర్నింగు ఆఫీసరు ప్రకటించాడు.

రష్యాపై మండలికి అమెరికా ఫిర్యాదు

కొరియా సమీపంలో విమానంపై కాల్పుల ఆరోపణ

పారిస్, నవంబరు 24: కొరియా సమీపంగా రష్యా సముద్రతీరానికి 20 మైళ్ల దూరంలో ప్రయాణం చేస్తున్న ఒక సమితి విమానంపై నవంబరు 6 వ తేదీని సోవియెట్ యుద్ధవిమానాలు ఎట్టి హెచ్చరికకాని చేయకుండా దాడిచేసినవని అమెరికా ఈరోజున సమితి భద్రతామండలికి ఫిర్యాదుచేసినది. సమితి కార్యదర్శి ట్రిగ్వేలీకి పంపిన లేఖలో రష్యనులు ఆ విమానాన్ని పడగొట్టినట్లు అమెరికా ఆరోపించినది.

పశ్చిమన్యూగినీసమస్య

జకర్తా, నవంబరు 24: నెదర్లాండ్సు ఇండోనీషియా సమాఖ్య చట్టం సవరణపై జరుగనున్న సంభాషణలలో పశ్చిమ న్యూగినీ సమస్యనైకూడా చర్చించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు నెదర్లాండ్సు ఇండోనీషియా ప్రభుత్వానికి తెలియపరిచినది. ఈ ఉభయదేశాల విదేశాంగమంత్రులు గురువారం నాడు హేగ్‌లో ఆవిషయంపై సంభాషణలు జరిపారు.

అమెరికా ఉపాధ్యక్షుని ఆశాభావం

సీయోల్, నవంబరు 24: "కొరియా యుద్ధ విరమణ సంభాషణలు సంతృప్తికరంగానే కొనసాగుతున్నవి. గౌరవకరము న్యాయము అయిన ఒడంబడిక జరుగుతుందని ఆశిస్తు"న్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు సెనేటర్ అలన్ బార్కర్ నేడిక్కడ ప్రకటించారు.

బార్కర్ ఇంకా ఇలా చెప్పారు:—"కొరియాలో శాంతి నెలకొల్పవ తరువాతి, శాంతిరక్షణకు ఇక్కడ సైన్యాలు నిలిపిఉంచే విషయం పరిశీలించవలసి ఉన్నది. తిరిగి కొరియాలో దురాక్రమణ జరుగకుండా నిరోధించాలి." కొరియా పర్యటన సందర్భంలో ఆయన ఇక్కడి కామన్వెల్తు సైన్యాల పరేడ్ పరీక్షించారు.

జపాన్ సైనికులు కొరియాలో ప్రవేశించడానికి దక్షిణకొరియా ప్రభుత్వము ఎంతమాత్రము అంగీకరించదని దక్షిణకొరియా విదేశాంగమంత్రి నిన్న ప్రకటించారు.

367 రాష్ట్రఅసెంబ్లీ స్థానాలకూ 2500 మంది నామినేషన్లు

సగంమంది ఏపార్టీకీ చెందని స్వతంత్రులు

మదరాసు, నవంబరు 24: ప్రధాన ఎన్నికోద్యోగి కార్యాలయంలో విచారింపగా 367 నియోజకవర్గాలలో దాదాపు 2500 నామినేషనులు దాఖలు అయినట్లు తేలుస్తోంది. ఇంకా శ్రీకాకుళం 2, కృష్ణా 2, ద. ఆర్కాటు 3 నియోజకవర్గాలనుండి సమాచారం రావలసివుంది.

మనూరు 17 పార్టీలు 1315 అభ్యర్థులను నిలిపారు. 1137 మంది స్వతంత్రులుగా నామినేషనులు దాఖలుచేశారు.

కాంగ్రెసు అభ్యర్థులు ఇంతవరకు 467 మంది తేలారు. పోలిస్టులు 207 కమ్యూనిస్టులు 224 మంది వున్నారు.

కడప నియోజకవర్గంనుండి ఒకరు "లీడలపార్టీ" అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్రం మీద తీర్పు మీద ఈ పార్టీ తిరుపున వున్నది యీ ఒక్కటే.

తమిళనాడు కాంగ్రెసు మూడు స్థానాలకు తప్ప అన్నింటికీ అభ్యర్థులను నిర్ణయించింది. శ్రీ శ. టి. కోసలరాం, రాజాపర్ ముత్తయ్యచెట్టియార్ పోటీ చేస్తున్న పత్తాసలేశం, తిరుపత్తూరు నియోజకవర్గాలలో అభ్యర్థులను పెట్టలేదు. వెయ్యిదీపాల నియోజకవర్గంలో రిజర్వు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించలేదు. యీ స్థానంనుండి స్వీకరు శ్రీ జె. శివషణ్ముగం పంపిళైగారు అభ్యర్థిగ వున్నారు.

ఆరోగ్య మంత్రి శ్రీకళా వెంకటరావుగారు అమలాపురం జంట నియోజకవర్గంనుండి నామినేషన్ వేశారు. ఇక్కడ ఇంకా సోషలిస్టులు 2 కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ 1 కమ్యూనిస్టు 1 కృషక్ లోక్‌పార్టీ 1 అభ్యర్థులున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనీలం సంజీవ రెడ్డిగారు అభ్యర్థిగా వున్న అనంతపురం నియోజకవర్గంలో ఇద్దరు స్వతంత్రులు, ఒక్కొక్క కమ్యూనిస్టు సోషలిస్టు కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థులున్నారు.

వివిధపార్టీ అభ్యర్థుల వివరాలు:

కాంగ్రెసు 467, స్వతంత్రులు 1137, కమ్యూనిస్టులు 224, సోషలిస్టు 207, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ 177 కృషిక్‌లోక 65 టాయిలర్సు పార్టీ 33, షె. జా. ఫెడరేషన్ 38, ముస్లీలీగ 17, ఫార్వర్డుబ్లాక్ 16, జస్టిస్ పార్టీ 13, కామన్‌వీల్ పార్టీ 10, హిందూ మహాసభ 11, రిపబ్లికన్

2-వ పేజీ చూడుడు

"మా ద్వాదశ సవరణలను ఆమోదిస్తే మేంకూడా ఆయుధవిసర్జన పథకంలో చేరుతాం"

పశ్చిమరాజ్యాల ప్రతిపాదనలకు సోవియట్ తిరస్కృతి: సమితి రాజకీయ సంఘ సభలో విషిన్‌స్కీ ప్రతిపాదన

పారిస్, నవంబరు 24: పారిస్‌లో సమావేశమైన ఐక్యరాజ్యసమితి మహాసభ రాజకీయ వ్యవహారసంఘంలో అమెరికా - ఇంగ్లండు - ఫ్రాన్సు కలిసి ప్రతిపాదించిన 9 అంశములు గల అస్త్రవిసర్జన తీర్మానాన్ని నేడు రష్యా నిరాకరించింది. ఈ త్రైరాజ్య ప్రతిపాదిత ఆయుధవిసర్జన తీర్మానమునకు 12 సవరణలను రష్యా ప్రతిపాదింప గోరుచున్నదని నేటి సభలో రష్యా విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ అన్నాడు.

అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాన్సు కలిసి ప్రతిపాదించిన ఈ తీర్మానమును రాజకీయ వ్యవహార కమిటీలో నిరాకరిస్తూ ఆండ్రీ విషిన్‌స్కీ ఉపన్యసించుండగా, సభ యావత్తూ పూర్తిగా నిండి క్కిక్కిరిసి యుండెను. సభా ప్రతినిధులందరూ హాజరైరి. ప్రేక్షకుల గాలరీలన్నీ నిండిపోయినవి. పత్రికల ప్రతినిధులు చాలామంది ఆ సమయంలో ఫోటోలు తీయడంకోసం వెలిగించిన జ్వాజ్వల్యమాన దీపకాంతులతో సభ ప్రకాశించింది. ఆండ్రీ విషిన్‌స్కీగారు ఇలాఉపన్యసించారు:

మూడు పశ్చిమ రాజ్యాలవారు కలిసి ప్రతిపాదించిన యీ అస్త్ర సన్యాస పథకంలో నిజమైన నిరాయుధీకరణంలేదు. యీ తీర్మానానికి నేను ప్రతిపాదింపదలచిన 12 సవరణలను ఆమోదించినట్లయితే, ప్రపంచ రాజ్యాల ఆయుధ విసర్జన పథకంలో రష్యా కూడా చేరగలదు. ఏ ఆయుధ విసర్జన పథకములోనైనా యీ క్రింది అంశములు ముఖ్యంగా ఉండితీరాలి.

(1) అణుశక్తిఅస్త్రములను అన్నింటిని పూర్తిగా నిషేధించాలి.

(2) అణ్వస్త్రముల నిషేధమును అమలుపరచుటకై ఒక ఒడంబడిక ముసాయిదాను అయిక్యరాజ్య సమితితో నియమింపబడిన ఆయుధ విసర్జన కమిటీ తీర్చగలు చేయలేదు.

(3) అణ్వస్త్రములమీద నిషేధమును, ఆయుధ బలముల త్రగ్గింపునూ సక్రమంగా కట్టుదిట్టంగా జరిపించుటకై అంతర్జాతీయ సంస్థ నొక దానిని ప్రతిష్ఠించాలి.

(4) వివిధ రాజ్యాల ఆయుధ బలములను తగ్గించి చూచుటకు అయిక్యరాజ్య సమితి ఒక వ్యవహార పట్టికను నిర్ణయించాలి.

పశ్చిమ రాజ్యాలవారు క్రమానుగతముగా ఆయా రాజ్యాల ఆయుధబలాలను తగ్గిస్తూ రావాలని పశ్చిమ రాజ్యత్రయం ప్రతిపాదించిన తీర్మానం రష్యను సంకల్పోద్దేశములతో ప్రతి

2 వ పేజీ చూచుడు

బొంబాయిరాష్ట్రంలో 360 స్థానాలకూ 1200 మందిఅభ్యర్థులపోటీ

నెహ్రూసోదరికృష్ణహతీసింగ్ రాష్ట్రఅసెంబ్లీకి నగరంనుండి సోషలిస్టుపార్టీ పక్షాన పోటీ

బొంబాయి, నవంబరు 24: బొంబాయి రాష్ట్రంలో ప్రజాసభ 45 స్థానములు, రాష్ట్రీయ ఎసెంబ్లీ 315 స్థానములు వెరసి 360 స్థానాలకు నేటి అపరాహ్ణం 3 గంటలవరకు 1,600 పైగా నామినేషన్లు దాఖలయినట్లు అందనా వస్తున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి నేడే ఆఖరుతేదీ. కాపుదలలోనం పైలు చేసిన నామినేషనులు చాలా వున్నవి. నామినేషన్లు ఉపసంహరించుకో దలచేవారు నవంబరు 30వ వాటిని ఉపసంహరించుకోవాలి. ఈ ఉపసంహరణలు జరిగిన తరువాత దాదాపు 1200 మంది ఎన్నికల్లో పోటీ చేస్తారు.

ప్రతి స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిని నిలుపబెట్టింది. పార్లమెంటు స్పీకరు శ్రీ జి. వి. మౌలంకర్ అహమ్మదాబాదు నియోజక వర్గంనుండి, గాడ్గిల్ పూనానుండి, శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ కొలాబానుండి, గుల్జారీలాల్ నందా సుజరాతువందలి సబర్ కంతానుండి, డి. పి. కర్మర్కర్ ధార్వార్ నుండి, ఖండూభాయ్ దేశాయ్‌గారు మెహసానానుండి, శ్రీ ఎస్. కె. పాటిల్ బొంబాయినుండి పోటీ చేస్తున్నారు.

భారతి ప్రభుత్వ ఆహార శాఖమంత్రి కె. ఎమ్. మున్షీ. బొంబాయి ముఖ్యమంత్రి బి. జి. ఖేర్, బొంబాయి మంత్రులయిన గిల్డర్, మెహతాలు శ్రీ శంకరరావు దేవు పోటీ చేయడంలేదు. ఒక్క బండి, వార్తక తిప్పు తిక్కిన బొంబాయి మంత్రులు రాష్ట్రీయ ఎసెంబ్లీకి నామినేషన్లు దాఖలుచేశారు. వార్తక్ గారు ప్రజాసభకు నామినేషను దాఖలు చేశారు. శ్రీ మురార్జీ దేశాయి తన స్వంత నియోజకవర్గమైన బుల్సారునుండి పోటీచేస్తారు. ఇతర ప్రముఖ నాయకులు చాలామంది ఈ ఎన్నికలలో పోటీచేస్తారు. డా॥ అంబేద్కర్ పార్లమెంటుకు ఉత్తర బొంబాయి రిజర్వుడు స్థానంనుండి, సోషలిస్టు నాయకుడైన అశోక్ మెహతా గారు ఉత్తరబొంబాయి సామాన్యస్థానంనుండి పోటీచేస్తారు. ఎస్. ఎ. డాంగేగారు పోటీచేస్తున్నారు. సోషలిస్టులు 250 స్థానాలకు పోటీచేస్తున్నారు. ఎన్నికలలో సోషలిస్టులతో కలిసిన షెడ్యూల్డు వర్గముల ఫెడరేషన్ 27 ఎసెంబ్లీస్థానాలకు, 4 ప్రజాసభస్థానాలకు నామినేషన్లు దాఖలుచేసింది.

వివిధప్రాంతాల్లో పరిస్థితి

గుజరాత్ ప్రాంతంలో 98 ఎసెంబ్లీ స్థానాలకు, 14 పార్లమెంటుస్థానాలకు జరిగే ఎన్నికల్లో కాంగ్రెసును ఎదిరించే ముఖ్య పక్షము కార్మిక-కర్షకపక్షమై వుంటుంది. ఈ పక్షము కమ్యూనిస్టుపార్టీతో ఒప్పందం చేసుకొన్నది. ఈ పక్షము 75 స్థానాలకు అభ్యర్థులను నిలుపబెట్టింది. కర్ణాటకములో కె. యమ్. పి. ప్రజా పార్టీవారున్నూ కర్ణాటక ఏకీకరణ వర్గమున్నూ కలిసి కాంగ్రెసుతోను, సోషలిస్టులతోను పోటీచేస్తారు.

బొంబాయి నగరంలో ఎసెంబ్లీస్థానాలకు, వాటికు ప్రజాప్రతినిధిసభస్థానాలకు 200 పైగా నామినేషనులు దాఖలయినవి. ప్రతిస్థానానికి తీవ్రమైనపోటీ వుంటుంది. పార్లమెంటు స్థానానికి జరిగే ఎన్నికలో ఎస్. కె. పాటిల్‌ను పురుషోత్తమదాస్ త్రికందాస్ ఎదిరిస్తారు. బొంబాయిపరిసరప్రాంతస్థానానికి యిద్దరు స్త్రీలు, కాంగ్రెస్ వాది అయిన జయ శ్రీగాయికి, సోషలిస్టు అయిన శ్రీమతి కమలాదేవీ ఛట్టోపాధ్యాయా పోటీచేస్తున్నారు. ఈ స్థానానికి స్వతంత్ర సభ్యుడుగా జమ్నాదాస్ మెహతాగూడ పోటీ చేస్తున్నారు. నగరంలో స్వతంత్ర సభ్యులుగా పోటీచేస్తున్న 50 పైచిలుకు అభ్యర్థులు ఒక స్వతంత్రతరంగాన్ని పాపించారు.

వీరిలో అరడజనుమంది తామే మధ్యపాన నిషేధానికి ప్రతికూలురని చెప్పుకుంటున్నారు.

నగరంలో ఎసెంబ్లీ స్థానాలకు పోటీ

4-వ పేజీ చూడుడు

బ్రిటన్‌పై ఈజిప్టు జరుపుతున్న పోరాటానికి పర్షియా తోడ్పాటు

ఉపప్రధాని డాక్టర్ హుసేన్ పతేమీ ప్రకటన

టెహరాన్, నవంబరు 24: ఈజిప్టునుండి బ్రిటిష్ సైన్యాలు వైదొలగేజట్లు చేయడానికి, ఈజిప్టులో సూడాన్ కలిసిపోటట్లు చేయడానికి ఈజిప్టు సాగిస్తున్న పోరాటాన్ని పర్షియా బలపరుస్తుందని ఉపప్రధాని డాక్టర్ హుసేన్ పతేమీ నేడిక్కడ ప్రకటించారు.

"ప్రధానమంత్రి డా॥ మహమ్మద్ మొసాదిక్ కెయిరోలో ఉన్నప్పుడు ఈజిప్టుకు మా సానుభూతియే ఉండేదని పర్షియాను దేశాలకు అంగీకారం కుదిరినదని" కూడా ఆయన నల్లడిచేశారు. పర్షియానుండి సాలుకు 10 ల. టన్నుల నూనె ఈజిప్టు పరిభాగాచేసే విషయమై రాయబారాలు ప్రారంభమైనవి. ఈజిప్టు ఇంతవరకు ఈ మొత్తాన్ని బ్రిటిష్ కంపెనీలనుండి కొంటున్నది. అని పతేమీ వివరించారు.

నవ్వి యూ రాజుతో మొసాదిక్ చర్చ

ఈలోగా పర్షియా ప్రధాని డా॥ మొసాదిక్ గతిరాత్రి పర్షియా రాజుతో ఆయనకంటలు పలు సంభాషణలు జరిగినవి. వారు అమెరికా ఈజిప్టు పర్యటనలు డా॥ ముసాదిక్ పర్షియా రాజుకు వివరించినట్లు తెలుస్తున్నది. రాజధానివారికి సన్నిహితమైన వర్గాల వారు చెబుతున్నారు డాక్టర్ ముసాదిక్ కెయిరో ప్రయాణానికి కారణం ఓటర్లతో సంయుక్తంగా పోరాడే అవకాశాల పరిశీలనకు కొదట. ఈరోజు సూచించిన విషయాలపై ఆయన ఈజిప్షియన్ నాయకులతో చర్చించారట: (1) సమ్య ప్రాచ్యదేశాలకు వాయత్వం కలగాండడానికి ఒత్తిడి చేస్తున్న ప్రయత్నాలపట్ల ఆగ్రహ ఆందోళన (2) ఈజిప్టు, పర్షియాలను ఎదుర్కొంటున్న కమ్యూనిస్టు అపాయం తొలగించడం.

ప్రధాని మొసాదిక్ యీరోజున వివిధ రాజకీయ నాయకులతో సంభాషణలు జరిపారు. ఆయన తన అమెరికా ఈజిప్టు పర్యటనలపై రేపు పార్లమెంటుకు నివేదించనున్నారని ఉపప్రధాని ఫతేమీ చెప్పారు. ఆయన రాజధాని పర్షియన్ ఎన్నికల సమయంలో రాత్రి పర్షియా రాజుతో చర్చించినట్లు ఫతేమీ అన్నారు.

హైదరాబాద్ విభజన జరగాలనే సంస్థాన కాంగ్రెస్ అభిమతం:

అనుబంధ ఎన్నిక ప్రణాళిక ప్రకటన

హైదరాబాదు, నవంబరు 24: హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు ఉపసంఘంవారు ప్రదేశ కాంగ్రెసుకై ఒక అనుబంధ ఎన్నికల ప్రణాళిక నిన్న తయారుగా చేశారని, దానిని కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారి అంగీకారానికి పంపడమయిందనీ హైదరాబాదుకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి బూడిపాటి రామచంద్ర రావుగారు ఇవాళ ఉదయం గాంధీ భవనంలో పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠి జరిపిన సందర్భంలో వెల్లడించారు. నిజాం నవాబు భేటి వ్యవస్థ్రతిపత్తిని గురించి, హైదరాబాదు విభజనను గురించి, తెలంగాణా భూమి సమస్యను గురించి కాంగ్రెసు వారి వైఖరి అంతులో విప్పడం చేయబడిందని ఆయన చెప్పారు. భాషాప్రయుక్తంగా సంస్థానాన్ని విభజించవలసనీ, తెక్కిన దేశమంతటా భాషాగా న్నాలు ఏర్పడినప్పుడు ఏకకాలంలో ఈ విభజన కూడా జరిగి ఏయే భాషా ప్రాంతాలు ఆయా రాష్ట్రాలలో కలిపివేయాలనీ, ఇప్పటి నిజాం నవాబు - ను కటి నిరంకుశే నిజాం నవాబు కాదేకాదనీ, ఆయన భారతాన్యాయకులు నియమించిన రాజప్రముఖు వాత్రి మేవనీ, అసలు ఆయనకు పూర్తిగా ఉద్యోగసామర్థ్యం వాగు 'ఏ గ పార్టీల మధ్య గల వ్యత్యాసాలు వచలిపోయి వస్తున్నాగాని నాన్యం గానిని, అంగుకు రాజ్యాంగ చట్టంలో సవరణ అవసరమని ఎన్నికల అనంతరం ఏర్పడబోయే శాసన సభవారు అట్టి సవరణకు అంగీకారం చేయవచ్చునని ప్రదేశ కాంగ్రెసు అభిప్రాయం మైనట్లు అయిన ఉద్దాటించారు.

రాజీనామా వార్త ఖండన

ఇదివరకు కొందరు కాంగ్రెసువాదులు కాంగ్రెసు నుంచి వైదొలగి సోషలిస్టు పార్టీలోనూ, పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంటులోనూ చేరినట్లు పత్రికల్లో వెలువడిన వార్త పట్టి సత్యదూరం మయిందనీ అది సోషలిస్టు పార్టీవారు ప్రచారం చేసిన బాపతనీ, ఇంతే తప్పితప్పి తక్కిన కిట్టినా ఇవల కాంగ్రెసు నుంచి వైదొలగిన వారు సుమారు 15 మందికి మించరనీ ఆయన వివరించారు.

హైదరాబాద్ డెమోక్రాటిక్ ఫ్రంట్ సన్నాహాలు

హైదరాబాదు, నవంబరు 25: పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంటువారు రాష్ట్రంలో తీవ్రమైన ఎన్నికల ప్రచారానికి పథకం వేశారు. భారతి కమ్యూనిస్టు నాయకులు ఎ. కె. గోపాలన్ గారు తెలంగాణా జిల్లాల్లో సంచారం చేయడానికై డిసెంబరు 27 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు. యస్. ఎ. డాంగే, ఎ. కె. ఘోష్ గార్లు డిసెంబరు మధ్యలో సంస్థాన సంచారం తలపెట్టారు. శ్రీమతి అరుణ ఆసఫ్‌అలీ

(2 వ పేజీ చూడుడు)

మైసూరులో కాంగ్రెస్ విజయం

పోటీలేకుండా ఒకఅభ్యర్థిఎన్నిక

బెంగళూరు, నవంబరు 24: కోలార్ జిల్లా ముల్‌బాగాల్ - శ్రీనివాసపురం నియోజకవర్గమునుంచి మైసూరు ఎసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి డా॥ వన్నయ్య (ప్రతిఘటన లేకుండా ఎన్నిక అయినాడు.

తిరువాన్కూర్-కొచిన్లో ఎన్నికల ప్రచారం

(1 వ పేజీ తరువాయి)

పూర్తి అయిన మరుక్షణం నుంచి నాగిం చవచ్చునన్నే నిర్ణయానికి వచ్చాను.

మన పరిస్థితిలైన ఒక మహాదేశం లోని పౌరులం. మన ఆలోచనలూ ప్రవర్తనలూ భారతదేశంయొక్క కీర్తి ప్రతిష్ఠలకు తగిన పంథాలో వుండాలి. ఈ భారత చంపుకుని కుంచితావగు లలో ఆలోచించటం-భారత ప్రజల ప్రాచీన మహోజ్వల చరిత్రకు అప ఖ్యాతి కరంగా-వుంటుంది.

'అనైక్యతా స్వభావం వల్ల దేశం బలహీనమౌతుందని పుష్టిచికర్దు. ప్రజాసీకంలో ఐక్యత లేక స్థాయి భావాన్ని పెంపొంచి జయటం ఈనాడు మన పరమ లక్ష్యంగా వుండాలి.

'నానాటికి, ప్రపంచ దేశాలన్నిటి మధ్యనూ, మరింత సన్నిహితత్వం యేర్పడుతున్నది. ఒక ప్రాంతంలో యే సంఘటన జరిగినా దాని ఫలితాలు సర్వవ్యాప్తంగా ప్రపంచమంతా అనుభవించవలసి వస్తుంది: మనకు స్వాతంత్ర్యం లభించి నాలుగు సంవత్సరాలైంది. ఈ నాలుగు సంవత్సరాలూ, మనకూ యావత్ప్రపంచానికీ కూడా గడ్డురోజులే మనం అనేక కొన్నాళ్లు సాధించలేక పోయాం. ఆ అపజయాల బాధ్యత యావత్తూ నాదేనని నేను అంగీకరించుతున్నాను. కాదని నేనెప్పుడూ అనను. కాని ఒక్కటిమాత్రం వుంది. మన జయాపజయాలను నిష్పాక్షికంగా పరిశీలించగల పెద్ద మనిషి యెవరైనా వుంటే, 'ఇన్ని బుబ్బుందులు చుట్టుకున్నా, భారతదేశం ఈనాలుగు సంవత్సరాలలోనూ సమర్థంగానే ముందుకు నడిచింది' అనక తప్పదు. మనం అనుకున్న అవధికి పని చెయ్యలేకపోయాం. అందుచేత మనకు అసంతృప్తిగావుంది. అసలు సంతృప్తి అనేది మనకు యెప్పుడూ వుండకూడదు. సర్వదా ఇంకా యింకా కష్టించి పనిచెయ్యవలసిందే, ఇంకా ఇంకా సాధించుతూ వుండవలసిందే.

'రాజకీయ స్వాతంత్ర్యంతో, ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించుతుంది; లేదా సిద్ధించవలసివుంది. ఆర్థిక స్వాతంత్ర్య సిద్ధికోసం పంచవర్ష ప్రణాళికను తయారు చేయించాం. దేశంలో వున్న దారిద్ర్యాన్ని నిర్మూలించాలని మా ఉద్దేశం. ఈ ప్రణాళికతో విజయాల మీద ఆధారపడే పద్ధతి రద్దు కావాలి. ప్రధాన వనరులకు విదేశాల మీద ఆధారపడి వున్నంతకాలం యేదేశాన్నీ స్వతంత్రదేశం అనటానికి వీల్లేదు.

'అనేకులు అనేక విమర్శలు చేస్తున్నారు. విమర్శలూ నిరాదాలూ చెయ్యటం కష్టమైనపనిగాదు. మేము హృదయపూర్వక దృష్టితో వ్యవహరించుతున్నాం. అయినా ఆదర్శాలను వదులుకోవటంలేదు. సాధ్యమనితోచిన కార్యక్రమాన్ని మాత్రమే ఎన్నికల ప్రణాళికలో యిచ్చాం. ఆ అవధిని చేతుకోవటానికి దేశానికి వున్న సమస్యలను పరిష్కరించటానికి శక్తి వంచనలేకుండా పనిచేస్తాం.

'నేనూ సోషలిజం కావాలనే వాణ్ణే. కాని నినాదాలవల్ల సోషలిజం సిద్ధించదు. ధనిక బీద భేదాలను నిర్మూలించటం ప్రధాన సమస్య. ఇది పార్లమెంటు తీర్మానాలవల్లా, నినాదాలవల్లా సిద్ధించదు. దేశంయొక్క ఆర్థిక నిర్మాణం యావత్తూ మొత్తంగా మార్పు చెందవలసివుంది. శాసనాల ద్వారా సోషలిజం సిద్ధించుతుం దనుకోవటం భ్రమ.

'తమ వాక్ స్వాతంత్ర్యాన్ని అరికట్టామనికమ్యూనిస్టులు అంటున్నారు. పరిధైన పౌరస్వాతంత్ర్యాలు లేవని కొలదేస్తున్నారు. పౌరస్వాతంత్ర్యాల పరిశీలనవస్తే, భారతదేశం ప్రపంచంలో యేదేశానికీ తీసిపోదు. ఏది యేమైనా కమ్యూనిస్టుల ప్రవర్తనలో ఇటీవలగా కొంతమార్పు కనుపించుతూ వుండటం నాకు ముదావహంగావుంది. 'ఈమధ్య దేశంలో, ఇంకా అనేక పార్టీలు కుక్కగొడుగుల్లా మొలుచుకు వచ్చాయి. వారంతా వోట్లు సంపాదించటానికి ప్రయత్నించుతున్నారు. కథం ప్రయత్నించవలసిందే. ఏపార్టీగాని, యే వ్యక్తిగాని ప్రయత్నించవద్దు తప్పు లేదు. కాని కొన్ని పార్టీలూ కొన్నిముఠాలూ, బిగ్గిరి బిగ్గిరి బొబ్బలు పెట్టవటంవల్లా, నినాదాలవల్లా వోట్లు సంపాదించవచ్చునని భ్రమపడుతున్నారు. ఇందువల్ల మనో ప్రమోజనం యేమీ కలగకపోయినా ఒక దుస్థితి మాత్రం లేర్పడగలదు. దేశానికిపున్న ప్రధాన సమస్య లేబుటూ అర్థం కాకుండా అసామాన్యమయిన స్థితి లేర్పడుతుంది.

'ఈ విషయాలన్నీ పక్రమంగా ఆలోచించుకుని ప్రజలు కాంగ్రెసును బలపరచి కాంగ్రెసు అధ్యర్థులు అధికారంలోకి వచ్చేట్టు చూచుకోవాలి'

ఎర్నాకులంలో కార్యక్రమం ముగించుకుని నెహ్రూ తిరువాంకూరు బయలుదేరారు. కొంచెల మధ్యనుంచి అనేక గ్రామాలగుండా దారి పొడుగునా మైళ్లదూరం ప్రయాణం చేశారు. త్రోవపొడుగునా ప్రజలు తండోప తండాలుగా చేరి నెహ్రూ దర్శనం కోసం కనిపెట్టుకుని వున్నారు. మధ్యే మార్గంలో 7 చోట్ల బహిరంగసభలలో ప్రసంగించారు.

తిరువాంకూరులో యేర్పాటు చేసిన బహిరంగసభకు దాదాపు లక్షమంది వచ్చారు. ఆ బహిరంగ సభలో ప్రసంగించుతూ నెహ్రూ:

'యూరపులో ఒక మూతనోద్యమం బయలుదేరింది. అక్కడ పరిశ్రమలూ ప్రజాసమూహంలో యేర్పడాల నే ఉద్యమం ప్రారంభమైంది. ఇది హర్షించదగ్గ విషయం. ఎందుచేతనంటే ప్రపంచ ప్రజలు ఈనాడు అత్యంతి పన్నిహితులైనారుకావాలి, లేదా నశించనైనా పోవాలి. మధ్యేమార్గం లేదు.

'మన నాయకులు మనకు అనేక మహా కార్యాలు సాధించి పెట్టారు. గుప్పిళ్లుగా సర్దార్ పటేలు సేవ చేస్తూనేవుండేవుంది. సంస్థానాధిపతులు ప్రదర్శించిన విజ్ఞాన నిశేషాలు అభినందనీయంగా వున్నయ్. నేటి సంఘటితస్థితి యేర్పడకుండా భారతదేశం, బ్రిటిషువారు వైదొలగిన నాటికుంపటికుమట్టుగానే వుంటే మనగతి యీ పాటికి యెలా వుండేదో నేను ఊహించలేను. 1947 లో భారతపాకిస్థాన్ ప్రాంతాలలో కల్లోలం బయలు దేరింది. అనంతరం అచిరకాలంలో నే కాశ్మీర్ లో గందరగోళం భారతపైకి కత్తి పిడికి నడుంకట్టి మనం కార్యరంగంలోకి దూకకపోతే యీ నాటికి ఎలావుండేదో!

'మనకు ఇలాంటిచిక్కులు ఇంకా యెన్నో వున్నయ్. వాటి నన్నిటిని సమర్థించటానికి మనకు కాంగ్రెసు వంటి బలమైనసంస్థ వుండటం యెంతో అవసరం. దీల్లో ఎన్ని లోపాలున్నా సరిదిద్దుకోవాలేగాని విచ్ఛిన్నం చేసుకోగూడదు.

అనేక సంవత్సరాల మహాకృషికి ఫలితంగా ఈమహాసంస్థ యేర్పడివుంది ఇప్పుడు మాతరం గా ఇంకో క్రొత్త పార్టీని యింత బలసంపన్నమైనసంస్థగా పైకి తెచ్చుకోగల మనుకోవటం హాస్యాస్పదం.

నేను అనేక సంవత్సరాలుగా కాంగ్రెసులో వున్నవాణ్ణి గనుక వోట్లివ్వమంటున్నా వినుకోకండి. అన్యథా జరగితే వచ్చేపరిణామాన్ని గుర్తించండి.'

తిరువూర్ లో బహిరంగ సభ ముగియగానే ప్రధాని తిరిగి ఎర్నాకులం వచ్చేశారు. ఎర్నాకులం తిరిగి రాగానే ఆయనకు అనేక సంస్థలవారు పుష్పమాలికలు సమర్పించారు. పలుతావుల పద్దులు బహూకరించారు. కొచ్చిన్ జిల్లాముస్లిములు రు 5500 పైచిలుకు పద్దు బహూకరించారు.

ఎర్నాకులం తిరిగి వచ్చేసరికి రాత్రి 11-50 అయింది అర్థరాత్రి సమయమైనా కూడా ఆయనకోసం జనం తండోపతండాలుగా కనిపెట్టుకుని వున్నారు. అనంతరం తనకోసం నిరీక్షించుతున్న స్టీమ్లాంచిలో యెక్కి నెహ్రూ తిన్నిడికీ, మాల్ ఘుట్టా రాజభవనానికి వెళ్లారు. దీంట్లో, ఆయన, కొచ్చిన్ తిరువాన్కూర్ ప్రాంతంలో చేసుకున్న మూడు రోజుల పర్యటన కార్యక్రమంలోనూ ప్రధాను ఘట్టం ముగిసింది.

విషిన్స్కి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కలియడంలేదు. రష్యాసూచించే సవరణలు తిరస్కృతి నివేదింప బడగలవు.

ఒకవైపున అమెరికా ప్రభుత్వము తన ఆయుధబలమును వృద్ధిచేయడానికి పూనుకొని ఆయుధనిర్మాణం చేస్తూ ఇంకొకవైపున ఆ యుధ నిర్మూలనం విషయమై యీ సభలో తీర్మానం ప్రతిపాదించింది. కనుక యీ పశ్చిమ రాజ్యాల ఆయుధనిగ్రహ తీర్మానంలో ఏపాటి సంకల్పశుద్ధి ఉన్నదో యీ రాజకీయ కమిటీసభ్యులే యోచించవచ్చు. అమెరికను ప్రభుత్వపు యీ వ్యవహార వైఖరి రెండుతలల శిఖండి వలె ద్వియుఖంగా వదుస్తోంది. ఇప్పుడు వీరు స్నేహభావంతో చేతులు కలుపుటకై చేయిజాచుటలేదు. ఆ యుధ హస్తులై ఆయుధ ప్రయోగానికి చేయి జాచుచున్నారు. అమెరికను విదేశాంగ కార్యదర్శియగు డీన్ అచిసను గారు బెదిరిస్తూ చాలా ఖండితంగా మాట్లాడినారు. తనసేనలను దండెత్తించడానికి హుకుం జారీచేసే సేనాధిపతి లాగున మాట్లాడినారు. ఆయన మాటల ధోరణి చూస్తే ఆయనకు దూరదృష్టి తక్కువఅని తోస్తోంది. రష్యా ప్రభుత్వము అనుసరించే లోకశాంతి ఉద్యమ విధానానికి, వ్యతిరేకధోరణినవలంబించి సామ్రాజ్యవాదుల వర్గకూటాలు వ్యతిరేకసంఘం ఇంది-"ప్రపంచాధిపత్యం" అంటే ఆవేశంతో వారు కలువరిస్తున్నారు. రష్యాలో ప్రభోమండలమైనపరిశ్రమలు వృద్ధిచేయ బడినాయి. అట్టి స్థితిలో ఆయుధ నిర్మాణం కోసం రష్యా శివమెత్తినట్లుగా దృష్టంభగ్గు పెట్టి అమెరికాతో పోటా పోటీలకు దిగజాలదు. అలాంటి సన్నిహితచేస్తే రష్యారాజ్యం దివాలాతీస్తుంది. అమెరికా, ఫ్రాన్సు, ఇంగ్లాండులు యిప్పుడు క్లిష్టావస్థలో పడ్డాయి. ఆయుధ నిర్మాణానికి చేసే విపరీతమైన ఖర్చువల్ల ఆర్థిక వారికి నీర్పడింది.

పశ్చిమ రాజ్యతియము ముట్టమొదటి నిరాయుధీకరణ సవరమును సమిష్టిగా ఒక ప్రకటన చేసింది.

అటుపిమ్మట,సమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించే నిమిత్తమై కాస్త తీర్మానం తయారు చేయడమైనది. ఈ చిత్తు తీర్మానంలో ఆయుధ విసర్జన కమిటీని ఒకదాన్ని ఏర్పాటు చేయవలెననిన్నీ ప్రపంచ రాజ్యాల ఆయుధ బలముల లెక్క వివరాలను క్రమక్రమంగా తెయారు చేయవలెననిన్నీ, ఆయుధాలను, సేనలను తగ్గించేటందుకు ఒక ఒడంబడిక వ్రాసికో వలెననిన్నీ చెప్పబడివుంది.

పశ్చిమ రాజ్యాల తీర్మానాన్ని రాగద్వేష రహితంగా పరిశీలించడానికి నేను ప్రయత్నిస్తాను. కేవలం లోకశాంతికోసం సత్యాన్వేషణ కోసమే యీ విషయం నేను చర్చిస్తాను. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన రాజ్యాలలోని రాజకీయ వ్యవహారధోరణి పరిశీలిస్తేనేగాని యీ తీర్మానాన్ని విమర్శించడానికి వీలు లేదు.

ఈ తీర్మానం ప్రతిపాదించినవారికి కొన్ని మినహాయింపులున్నాయి. వారు నిర్వర్తించ వలసిన పనులు రెండు ఈ నాన్నయ నిడీన్ అచిసన్ గారు అన్నారు. ఒక వైపున ఆయుధబలం వృద్ధిచేయాలటలు, ఇంకొక వైపున లోకశాంతికి కృషి చేయాలట. ఇది చాలా చిత్రమైన రెండుముఖాల వింతజంతువున్నా ఉంది. ఈ పశ్చిమ రాజ్య తీర్మానం మూలంగా తూర్పు రాజ్యాల పడమరరాజ్యాల విభేదములు కొన్ని పరిష్కారం అవుతాయని డీన్ అచిసన్ గారన్నారు. కాని, ఆ విభేదములు అన్నీ పరిష్కారం కావాలని మేము కోరుతున్నాము: మేము"అన్నీ" అంటే ఆయన "కొన్ని"అంటున్నారు ఆయుధ బలాలను ఆహారంగా పెంపు చేయవలసిన కారణంచేత అమితమైన దుర్భరమైన ఖర్చుకు ప్రపంచరాజ్యాలు పాల్పడవలసి వస్తుంది, అని డీన్ అచిసన్ గారు అన్నారు. కాని, అట్లాంటికుక్క రాజ్యాల ఒడంబడికవంటి, ఒడంబడికలను వ్రాసికొనడం వల్లను పశ్చిమరాజ్యాలకు ఆయుధబలములను సమ్మయి చేయడంవలను ఆదుర్భర దుస్థితిని వారే తెచ్చిపెట్టు కుంటున్నారు. ఇటీవల మధ్య ప్రాచ్య రాజ్యాల సమష్టి రక్షణ ఒడంబడికే అనేది మరొకటి కల్పించుకొన్నారు. ఈ విధంగా కూటాలు ఏర్పాటు చేసికొనడం వల్ల నే యిన్ని పాట్లు పడవలసి వస్తోంది.

రష్యాకు-పశ్చిమ రాజ్యాలకు రాజీపడ్డతి

భారతదేశం సూచిస్తుందా?

ఆండ్రీ విషిన్స్కి చెప్పిన ఉపన్యాసం నిష్కల్మషంగా సమర్థంగా చెప్పారని సమితి సభలోని భారతీయ ప్రతినిధి వర్గాలవారు అన్నారు. ఈ విషయమై ఇంకా నిర్ణయం అవకాశంకూడా ఉన్నదన్నారు. విషిన్స్కి ఉపన్యాసం అమెరికా వారికి బ్రిటిష్ వారికి ఆశాభంగ నేరంగా ఉంది. కాని ఆయుధనిగ్రహ పథకానికి నిజమైన ప్రయత్నం చేయడానికి ఇంకా అవకాశం మాత్రం ఉన్నదన్నారు. ఈ విషయంలో పశ్చిమ రాజ్యాలకు రష్యాకు సమాధానం కుదిరేటట్లు చేయడానికి భారతప్రతినిధి ఏమైనా చేస్తాడేమో తెలియలేదు. అయిక్యరాజ్య సమితి మహాసభలో కొరియా యుద్ధ విరమణ విషయాన్ని కార్యక్రమంలోని ప్రధాను విషయంగా తీసికొని చర్చించాలని సమితి మహాసభను కోరుటకు భారతప్రతినిధి బి. యన్. రావుగారు పట్టుపడలగా ఆలోచిస్తున్నారని తెలిసింది.

పశ్చిమ రాజ్యాలను రష్యాను సమాధానం పరచడానికి ప్రయత్నించ వలసిందిగా భారతప్రభుత్వం ఉత్తరువులను పంపించినదనే వార్త ఒకటి ప్రకటింప బడింది. కాని యీ వార్త అసత్యమని ఇటటి భారత ప్రతినిధివర్గన్నిహితులద్వారా తెలుస్తోంది.

రాష్ట్రీఅసెంబ్లీకి2500 మంది అభ్యర్థులు

(1-వ పేజి తరువాయి)

పార్టీ 8, అగ్రికల్చరిస్టు యూనియన్ 7. యునైటెడ్ ఫ్రంటు 5, అ. భా. జనసంఘం 5, రామరాజ్య పరిషత్ 3, ఏ పార్టీకి చెందనివారు 42 "సామాన్య బీదలు" అనే పేరుతో ఒకరు మొత్తం 2496 మంది అభ్యర్థులున్నారు.

ఆంధ్రజిల్లాలో వివిధపార్టీల అభ్యర్థుల సంఖ్య

ఆంధ్ర ప్రాంతంనుండి ప్రజాప్రతినిధి సభకు నియోజకవర్గాల వారీగా వివిధపార్టీల తరపున ధాఖలైన నామినేషనులు.

((బ్రాకెటులలోని అక్షరాల వివరణ: కాం-కాంగ్రెసు, క-కమ్యూనిస్టు కృ. లో. పా-కృషికార్ లోక్ పార్టీ కి. మ. ప్ర. పా-కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, సో-సోషలిస్టు, హిం. మ-హిందూ మహాసభ, రా-రా-రామరాజ్య పరిషత్, జ.జ.స్టి స్, షె. జా. ఫెడ్యూలుజాతుల ఫెడరేషన్, స్వ-స్వతంత్ర, ఫా. బ్లా ఫార్వర్డుబ్లాక్.)

పాతపట్నం: కాం-1, క-1, కృ. లో. పా-1, స్వ-1.

శ్రీకాకుళం: కాం-1, కృ. లో. పా-1, సో-1. స్వ-2.

పార్వతీపురం: కాం-1, స్వ-2.

విజయనగరం: కాం-1, కి. మ. ప్ర. పా-1, సో-1, స్వ-1.

విశాఖపట్నం (జ): కాం-1, స్వ-3.

విశాఖపట్నం (రి): కాం-1, స్వ-1

కాకినాడ. కాం-1, క-2; కి. మ. ప్ర. పా-1, కృ. లో. పా-1, షె. జా. ఫె-1, స్వ-1.

రాజమండ్రి (జ): కాం-1 కృ. లో. పా-1, సో-1, స్వ-1.

రాజమండ్రి [రి] కాం-1, క-1; షె జా. ఫె-1, స్వ-1.

ఏలూరు [జ]: కాం-1, క-1. కి. మ. ప్ర. పా-1, సో-1 స్వ 2.

ఏలూరు (రి): కాం-1 క-1 కి. మ. ప్ర. పా-1.

మచిలీపట్నం: కాం-1 క-2 కృ. లో. పా-2 సో-1 స్వ-1.

గుడివాడ: కాం-1 క-2 కృ. లో. పా-1.

విజయవాడ: కాం-1 క-1 కృ. లో. పా-1 కి. మ, ప్ర. పా-1 రా. రా-1 స్వ-5.

తెనాలి: కాం-1 క-2 కృ. లో. పా-1 సో-1.

గుంటూరు: కాం-1 కి. మ. ప్ర. పా-1 కృ. లో. పా-1 స్వ-2.

నర్సారావుపేట: కాం-1 కి. మ. ప్ర. పా-1 కృ. లో. పా-2 రా రా-1 స్వ 3

ఒంగోలు [జ] కాం-1 క-1 కి. మ, ప్ర. పా-1 సో-1 స్వ-4.

ఒంగోలు [రి] కాం-1 కి, మ. ప్ర పా-1 షె. జా. ఫె-1 స్వ-3.

నెల్లూరు: కాం-1 కి. మ. ప్ర పా-1 కృ. లో. పా-1 స్వ-2.

కర్నూలు: కాం-1 క-1 కృ. లో పా-1 సో-1 స్వ-3.

అనంతపురం: కాం-2 కి. మ. ప్ర. పా-1 స్వ-1.

పెనుగొండ: కాం 1, కి. మ. ప్ర. పా 1, కృ. లో. పా 1.

కడప: కాం 1, క. 2, కి. మ. ప్ర. పా 1, స్వ. 4.

చిత్తూరు (జ): కాం 1, కృ. లో. పా 1, సో. 1, స్వ. 3.

చిత్తూరు (రి): కాం 1, షె. జా. ఫె. 1, స్వ. 3.

తిరుపతి: కాం 1, కృ. లో. పా 1, స్వ. 4.

ఆంధ్రప్రాంతంలో 28 పార్లమెంటు నియోజకవర్గాలలోని 28 స్థానాలకు 148 నామినేషనులు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెసు 29, కమ్యూనిస్టు 17, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ 18, కృషికార్ లోక్ పార్టీ 17, సోషలిస్టులు 9, రామరాజ్యపరిషత్ 2, షె. జా. ఫెడరేషన్ 4, స్వతంత్రులు 56, ఫార్వర్డు బ్లాక్ 1.

అసెంబ్లీకి నామినేషన్లు

శ్రీకాకుళం జిల్లాలో 15 నియోజకవర్గాలకు 76 నామినేషనులు దాఖలయ్యాయి. అందులో కాంగ్రెసు-15, క-4, కి. మ. ప్ర. పా-2, కృ. లో. పా-15, సో-7, స్వ-38.

విశాఖపట్నం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో సమాచారం తెలిసినంతవరకు 9 నియోజకవర్గాలలో 44 నామినేషనులు దాఖలయ్యాయి. అందులో కాం-8, క-1, కి. మ. ప్ర. పా-5, కృ. లో. పా-8, సో-7, స్వ-20.

తూర్పు గోదావరి జిల్లాలోని 16 నియోజకవర్గాల నుండి మొత్తం 95 నామినేషనులు దాఖలయ్యాయి. వాటిలో కాంగ్రెసు-19, క-16, కి. మ. ప్ర. పా-13, కృ. లో. పా-8, సో-12, రా. రా-2, షె. జా. ఫె-6, స్వ-19.

పశ్చిమ గోదావరి జిల్లాకు గల 12 నియోజకవర్గాలలో 7 నియోజకవర్గాల నుండి 58 నామినేషనులు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెసు-10, క-11, కి. మ, ప్ర. పా-10, సో-4, స్వ-18.

కృష్ణాజిల్లాకుగల 12 నియోజకవర్గాలలో సమాచారం తెలిసినంతవరకు 5 నియోజకవర్గాలనుండి మాత్రమే 40 నామినేషనులు దాఖలు అయ్యాయి. అందులో కాం-8; క-11; కి. మ. ప్ర. పా-1; కృ. లో. పా-6; సో-8; రా రా-1; షె. జా. షె.-1; స్వ-9.

గుంటూరు జిల్లాకు 18 స్థానాలున్నాయి. 17 నియోజకవర్గాలనుండి మొత్తం 157 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిసింది. వీరిలో కాం-18; క-27; కి. మ. ప్ర. పా-15; కృ. లో. పా-24; సో-4; రా రా-1; ఫా. బ్లా-1; స్వ-67గురున్నారు.

నెల్లూరు జిల్లాలోని 13 నియోజవర్గాలలో మొత్తం 87 నామినేషనులు దాఖలయ్యాయి. అందులో కాం-15; క-3; కి. మ. ప్ర. పా-7; సో-3; షె. జా. షె-1; స్వ-58.

కర్నూలులో 8 స్థానాలకు 45 నామినేషనులు దాఖలు అయ్యాయి. వీరిలో కాం-8; క-2; కి. మ. ప్ర. పా-3; కృ. లో. పా-7; సో-6; ము. లీ-2; స్వ-17.

కడపలోని 8 స్థానాలలో తెలిసినంతవరకు 4 నియోజకవర్గాలలో 24 నామినేషనులు దాఖలు అయ్యాయి. అందులో కాం-4; క-2; కి. మ. ప్ర. పా-2, కృ. లో. పా-3 సో-2, షె. జా. ఫె-2, స్వ-9.

చిత్తూరు జిల్లాలోని 12 నియోజకవర్గాలలో 79 నామినేషనులు దాఖలయ్యాయి. అందులో కాం-16, క-4, కి. మ. ప్ర. పా-11, కృ. లో. పా-4, సో-3, హిం. మ-1, షె జా. ఫె-2 స్వ-38.

బళ్ళారిజిల్లాలో మొత్తం 8 నియోజకవర్గాలున్నాయి. అందులో ఆంధ్రప్రాంతం క్రిందికి వచ్చిన 3 నియోజకవర్గాలనుండి 17 గురు నామినేషను వేశారు. కాం-3, క-1, సో-2, స్వ-11

మదరాసు నగరం కాకుండా ఆంధ్రప్రాంతంలో మొత్తం 140 నియోజకవర్గాలలో సమాచారం తెలిసినంతవరకు 110 నియోజకవర్గాలలో మొత్తం 717 నామినేషను పత్రాలు దాఖలు అయినట్లు తెలుస్తోంది.

ఇంకా విశాఖపట్నం 5, పశ్చిమ గోదావరి-5, కృష్ణా-6, గుంటూరు-1, కడప-4, అనంతపురం 3 నియోజకవర్గాలనుండి వివరాలు తెలియవలసి వుంది.

ఓటర్ల జాబితా సకళ్లు

మదరాసు, నవంబరు 24: ఎలెక్షన్ కమిషన్ వుత్తర్వు ద్వారా లెజిస్లేటివు అసెంబ్లీ ప్రజా ప్రతినిధిసభ ఓటర్ల జాబితాలలో నవంబరు 21వ గానీ అంతకు పూర్వంగానీ ఓటర్లుగ నమోదు అయినవారు, ఓటరుగ చేరిన నియోజకవర్గంలో గాక వేరొక నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసియున్న యెడల రిటర్నింగ్ ఆఫీసరుకు దాఖలు చేయుటకు అవసరమైన పేరు నకలును పొందగా నామినేషనుగూడ దీనుగన ఎమైనను అయిన పక్షమున ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుండి ఉచితంగా పొందవచ్చని ప్రభుత్వంవారు నేడొక ప్రకటన చేశారు.

నామినేషనుల ధృవీకరణ

మదరాసు, నవంబరు 23: ప్రధాన ఎన్నికోద్యోగి శ్రీ ఎస్. వంక టేశ్వరన్ ఇలా తెలియజేస్తున్నారు:

పార్టీ తరపున దాఖలైన నామినేషనులను నృపం చేసుకొనుటకు నిమిత్తం ఆయా పార్టీలచే అధికారం పొందిన అధికారి, లేక అధికారుల నమూనా సంతకాలను ప్రధాన ఎన్నికోద్యోగికి, నియోజకవర్గానికి సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసరుకు అందజేయాలి.

పార్టీ గుర్తుల కేటాయింపు

మదరాసు, నవంబరు 23: పార్టీ చిహ్నాల కేటాయింపుకూర్చి ప్రభుత్వం నేడు ఈ క్రిందిప్రకటనచేసింది:- పార్టీ చిహ్నాలను వివిధపార్టీలు ఎంచిన అభ్యర్థులకుమాత్రం ఇస్తారు. ఇందు నిమిత్తమే రాష్ట్ర ప్రధాన ఎన్నికోద్యోగికి అభ్యర్థుల జాబితా అందజేయుటకు అధికారం పొందిన కార్యనిర్వాహుల పేర్లను తెలియబర్చుట అవసరమని ఎన్నిక కమిషన్ ప్రకటించింది. పరిశీలించబడినపార్టీ పార్టీ అభ్యర్థుల జాబితాను అందజేసి దరిమిలా జరిగే మార్పులు మినహాయింపులను ఎప్పటికప్పుడు ప్రధాన ఎన్నికోద్యోగికి రిటర్నింగ్ ఆఫీసరుకు తెలియబర్చుట అవసరమనికూడా కమిషన్ వారు సూచించారు. కొన్ని పార్టీలు ఈ విషయాన్ని గమనించలేదు. పైవిధానము అనుసరించనిచో వారి అభ్యర్థులను స్వతంత్రఅభ్యర్థులుగ పాటించవలసి వస్తుందని ప్రధాన ఎన్నికోద్యోగి తెలియజేశారు.

కాంగ్రెసేతర పార్టీ అభ్యర్థుల సమావేశం

మదరాసు, నవంబరు 25: ఎన్నికల్లో పాల్గొనదలచిన కాంగ్రెసేతర పార్టీల ప్రతినిధులు, స్వతంత్రఅభ్యర్థులు రిపబ్లికన్ పార్టి నాయకుడు శ్రీ హెచ్. డి. రాజాగారి ఆహ్వానంపై నిన్న సాయంత్రం అంబాషెడర్ హోటల్లో సమావేశమయ్యారు.

శ్రీయుతులు ఎన్. రామనాథన్ (రి. పా) ఎస్. బి. ఆదిత్యన్ (కి. మ. ప్ర. పా) ఎన్. శివరాజ్ (షె. జా. ఫె) పరశురాం జఠానంద్ (హిందూ మహాసభ) ఎం. వి. గణపతి (హిం. మ) పద్మనాభనాయుడు (ఫా. బ్లా) వి. వి. రామన్, ఎస్. ముత్తయ్య మొదలియార్ (జస్టిస్) డా॥ సి. ఆర్. కృష్ణపిళ్ళై హాజరయ్యారు.

శ్రీ హెచ్. డి. రాజా మాటలాడుతూ అంతా కలిసికట్టుగా కాంగ్రెసును ప్రతిఘటించుటకు మార్గంఅన్వేషించేనిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేయబడిందని అన్నారు.

కాంగ్రెసేతరఅభ్యర్థి విజయం పొందుటకు కాంగ్రెసేతర అభ్యర్థులందరు సహాయంచేసి కృషిచేయాలనే తీర్మానమును చేశారు.

"శాసనసభ్యులు ప్రభుత్వోద్యోగులు కారు"

ఇందూరు, నవంబరు 24: ప్రస్తుతం శాసన సభ్యులుగా వున్నవారు కొత్త ఎన్నికలలో శాసనసభకు అభ్యర్థులుగా నిరాక్షేపణీయంగా పోటీ చేయవచ్చునని ఇందూరు రిటర్నింగ్ ఆఫీసరు, జిల్లా మెజిస్ట్రీటు అయిన ఉత్తిమసింగ్ ధాకూరుగారు నేడు తీర్పు ఇచ్చారు. ప్రస్తుతం శాసన సభ్యులుగా వున్నంతమాత్రాన వారు భారత రాజ్యాంగంలోని 191-వ సూత్రంక్రింద ప్రభుత్వ నేతినాలు తీసుకునే ఉద్యోగులుకారనీ ఎన్నికలలో పోటీచేసి అధికారం వారికి వున్నదనీ మెజిస్ట్రీటు స్పష్టపరిచారు. కాంగ్రెసుఅభ్యర్థులైన ఆర్. పి. జాల్, సజ్జనసింగ్ విష్ణార్ లు వేశిన నామినేషను సక్రమమయినవని ఈ తీర్పు ధృవపరిచింది.

ఎన్నికలలో పోటీచేసేటందుకు ప్లానింగ్ కమిషనుకు రాజీనామాలు

న్యూఢిల్లీ, నవంబర్ 24: ఎన్నికలలో పోటీ చేసేటందుకు సానాకోశంగా, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ సి. డి. దేశముఖ్ గార్లు ప్లానింగ్ కమిషన్ నుంచి తమ సభ్యత్వాన్ని గత 20 వ తేదీ నుంచి రద్దు చేసుకున్నారు.

ప్లానింగ్ కమిషన్ అధ్యక్షుడు నెహ్రూ అతిశయోక్తిమే ప్రధాని హోదాలోవున్న కారణంగా ఇదివరకే స్వప్రయోజనంకోసం చేస్తున్న 'ఉద్యోగం' గా పరిగణించనక్కర లేదనుకుంటున్నారు.

విశాఖ పట్టణానికి దక్షిణంగా తుపాను

పూనా, నవంబరు 25: విశాఖ పట్టణానికి దాదాపు 50 మైళ్ళ దక్షిణంగా బంగాళాఖాతంలో ఒక వాయు గుండం ఏర్పడి ఉన్నది. ఇది ఈశాన్య దిశగా కాని, ఈశాన్యదిశగా కాని వ్యాపించవచ్చు. ఈ కారణంగా బరిసాలోనూ ఆంధ్ర దేశంలోని ఉత్తర కోస్తా ప్రాంతాలలోను తుపానుపటి ఎక్కువ వర్షాలు కురుస్తున్నట్లు వార్తలు వచ్చినవి.

జీవనవ్యయం

మదరాసు, నవంబరు 24: నవంబరు 17 తేదితో అంతమైన వారంలో నగరంలోని కార్మిక తరగతుల జీవన వ్యయం కూరలు. నూనె, చొక్కాగుడ్డలు, చీనెల ధరలు తగ్గినందున ఒక పాయింటు తగ్గి 337 అయింది.

మధ్యప్రాచ్య రక్షణ

ఇరాకు ప్రధాని పథకం

కయిరో, నవంబరు 24: మధ్యప్రాచ్య సమష్టి రక్షణకు యిరవై 4 రాజ్యాల పథకము నొకదానిని ఇరాకు ప్రధాని, ఫ్రాన్సు, ఇంగ్లాండు, టర్కీలు కలిసి తయారుచేశాయి దీనిప్రకారం బహుశా ఇరాకు ప్రధాని నూరీ ఎస్ సయ్యీదు పాషాగారు మరొక పథకాన్ని తయారుచేసి ప్రస్తుతం వ్యాపారులో ఉన్న బ్రిటిషు విదేశాంగ మంత్రియగు ఈడెను గారికిన్నీ, అమెరికా విదేశాంగ కార్యదర్శియైన డీన్ అచిసను గారికిన్ని పంపించారని ఈజిప్టులోని కయిరో నగరంలోని ఆక్స్ మిత్రీ అనే పత్రిక వ్రాసింది. ఇరాకు ప్రధాని సూచించిన పథకంలో అరబ్బీ రాజ్యాల సమైక్య సైనిక బలంతో మధ్యప్రాచ్య రక్షణ జరుగవలెనని ఉంది. యీ మధ్యప్రాచ్య రక్షణకూటంలో అరబ్బీ రాజ్యాలు చేరవచ్చు. టీటియోపెల మిత్రిభావంగల యితర రాజ్యాలు కూడా చేరవచ్చు.

1. అరబ్బీ రాజ్యాలే ముఖ్యంగా తమ ఆర్థిక సైనిక పరస్పర సహాయం మీద మధ్యప్రాచ్య రక్షణకు ఆధారపడి ఉండాలి.

2. ఇతర దేశాల సేవలు తమ ప్రాంతంలోకి రాకూడదని అరబ్బీ రాజ్యాలు నిరాకరించవచ్చు.

3. యుద్ధ సమయంలోగాని, యుద్ధ ప్రమాదాభయసమయంలో గాని అరబ్బీ రాజ్యాల సేనలను యితర ప్రాంతాలకు

కాకినాడ వర్తకునిపై అమ్మకం పన్ను కేసు

హైకోర్టు తీర్పు

మద్రాసు, నవంబరు 24: అమ్మకం పన్ను సకాలంలో చెల్లించలేదనే నేరంమీద ఎప్పుడు అపీలు గడువు దాటుకు చేయవచ్చునే అంశంపై మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి రామస్వామిగారు మొన్న తీర్పు చెప్పారు.

కాకినాడ వాస్తవ్యులు కుంభం వెంకటేశ్వర్లు అనే అతను 1948-49 కి రు 4700 లు అమ్మకపు పన్ను చెల్లించ వలసిందనే నోటీసు రాగానే కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసర్ వద్ద అప్పీలు దాఖలు చేశారు. ఆ అప్పీలును తోసివేసినందుల కొమ్మా లోర్డరు రివిజన్ పిటిషన్ దాఖలు చేసుకున్నాడు. రివిజన్ పిటిషన్ పర్యవసానం తేలకముందే, అమ్మకం పన్ను చెల్లించలేదని సేల్స్ టాక్స్ ఆక్ట్ సెక్షన్ 15 (బి) క్రింద కేసు దాఖలు చేయడం జరిగింది

కాకినాడ అడిషనల్ ఫస్టుక్లాస్ మేజస్ట్రేట్ కేసువిచారించి, రెవిన్యూబోర్డు తీర్పు ఇవ్వకముందే పన్ను మొత్తం నిర్ధారణఅయినట్లు భావించడానికి వీల్లేదనీ, అంతవరకూ ముద్దాయి నేరంచేసినట్లు ఎంచడానికి వీల్లేదనీ కేసుకొట్టివేశారు. అంగువిరాడ పబ్లికు ప్రాసిక్యూటర్ అప్పీలును హైకోర్టులో దాఖలు చేశారు.

కేసు దాఖలుచేయడానికి రివిన్యూబోర్డు నిర్ణయంవచ్చేవరకూ ఆగ నవసరంలేదనీ, ఐనప్పటికీ, రివిన్యూబోర్డు దరిమిలాను ఇచ్చిన తీర్పుప్రకారం తిగ్గించినటాక్సు మొత్తాన్ని కూడా ఇవ్వవందుకు వేరేకేసులో జరిమానా రవాణాచేసింది.



రాష్ట్రవార్తలు

నరసారావుపేట

ఆంధ్రరాష్ట్రప్రాచ్య విద్యార్థి పరిషత్తు కార్యకర్తల సమావేశం, పరిషద్వ్యవస్థాపకులు శ్రీ వేదాంతం రామకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ పేటి అచ్యుతరామశాస్త్రిగారు పరిషత్ స్థానిక పరిషత్తుల కార్యక్రమాలను గురించి నివేదికలు సమర్పించారు. ఎంప్లాయిస్ విద్యా విధానము గూర్చి ప్రభుత్వము నూతనముగా ప్రకటించిన విద్యా ప్రణాళికను సత్వరమే అమలు పరచవలసిందని విశ్వవిద్యాలయాధికారులను కోరుతూ తీర్మానించారు. కళాశాలల్లో ఉత్తీర్ణులైన ఆయుర్వేదపట్టభద్రులను పట్టభద్రులుగా పరిగణించాలని ప్రభుత్వానారని కోరుతూ యింకో తీర్మానం చేశారు.

రామచంద్రపురం

ఈ 19 వ ఇదట ఆంధ్ర విజ్ఞాన పరిషత్తు యాజమాన్యాన సాహిత్య సభ జరిగింది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షతన వహించారు. పరిషత్కార్యదర్శి ని వేదిక చదువుతో, కొంతి కౌలం నిర్మాణప్రణాళికను ఇప్పుడు ఈ పరిషత్తు మళ్లీ ఉత్సాహవంతులైన యువకుల కృషివల్ల పని ప్రారంభించినదని తెలిపారు. హనుమచ్ఛాస్త్రిగారు సాహిత్యాన్ని గురించి మాట్లాడుతూ, యిప్పుడు అసభ్యరచనలతో నలుపడుతున్న పత్రికలు సంఘానికి ప్రమాదకరం అవుతున్నాయన్నారు. సంఘాన్ని సరియైన మార్గంలో పెట్టగలిగినది. రాజశ్రీనాలు గారనీ, సాహిత్యమే పని అధ్యక్షులన్నారు. శ్రీపాద సుబ్బలక్ష్మిగారు భారతి గీతాలు కృతులు పాడారు.

చీరాల

తిమ పేగుపై ఉన్న స్థానిక కళాశాలకు 50 వేల రూ విరాళమిచ్చిన శ్రీ ఊటుకూరి రామయ్య శ్రేష్ఠి గారి విరాళానికు సంతసించి, విజయవాడ శ్రీ మదాంధ్రభాషా విద్యాపీఠ గోష్ఠి వారు రామయ్యశ్రేష్ఠి గారికి విద్యా భోషణ బిరుదమిచ్చారు. ఈ 9వ తేదీ యిచట కొందరు శ్రీ ఎం. సత్యనారాయణశ్రేష్ఠి గారి అధ్యక్షతన సమావేశమై గోష్ఠి వారికి వందనములను తెలుపుతూ నూ, రామయ్యశ్రేష్ఠి గారిని అభినందిస్తూనూ తీర్మానం చేశారు.

స్థానిక పత్రికా రచయితలు ఆర్. జనార్దనగారి అధ్యక్షతన సమావేశమై గుంటూరు సాహిత్యానికి సంబంధవారిచే వేటపాలెం బండ్ల బాపయ్య హైస్కూలు హిందీ పండితులు శ్రీ కర్ణ నాగేశ్వరరావుగారికి సాహిత్యాలంకార బిరుదము పొందినందుకు నాగేశ్వరరావుగారిని అభినందించారు.

పెదపులివర్రు

ఇచటి బాలగంగాధర్ తిలక్ గ్రంథాలయ 28 వార్షికోత్సవము గతి వారం నోరి పరపేం హాశాస్త్రిగారి అధ్యక్షతన జరిగినది. తెలుగు దేశము లోని సుప్రసిద్ధ కవులు పండితులు పధ్రకు వచ్చారు. దాసు మోహన గ్రంథాలయం, వేటపాలెంలోని సారస్వతి నికేతనము, గొల్లపూడి గ్రంథాలయము, కృష్ణదేవరాయ గ్రంథాలయము ఒరంగల్ లోని రాజరాజనరేంద్ర దేవాలయములు చేసిన కృషి గ్రంథాలయోద్యమము గూర్చి గాడివర్ల హరిప్రోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, నాళం కృష్ణ అడుసుమల్లి శ్రీనివాసరావు ప్రసంగించారు. దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు మొదలగు వారి సేవను గురించి ప్రశంసించారు. కొండూరి సీతారామయ్యగారు ఉపన్యసించిన అనంతరం వందనాలతో సభ ముగిసింది.

కాకినాడ

తూర్పు గోదావరిజిల్లా జాతీయ చేనేత కాంగ్రెసు కార్యకర్తలు యీ 17 వ యిదట బంగారువారి సత్రంలో సుడిమెట్ల గంగరాజుగారి అధ్యక్షతన సమావేశమైనారు. 16-11-51 వరకు పనిచేసిన కార్యవర్గాన్ని రద్దుచేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: పుత్సల చిన్నయ్య, ఉపాధ్యక్షులు: వావూరి అబ్బాజీ, ప్రధాన కార్యదర్శి: కొండామార్కండం, సహాయ కార్యదర్శి: బల్లాఅప్పారావు, సభ్యులు: బుట్టి విర్రాజు, పిచ్చుక వీరమల్లయ్య, కొమ్మాకుల లక్ష్మీనరసయ్య, చల్లా సుబ్బారావు, బండారు సుబ్బరాజు, బాగా మూర్తిప్రకాశం, పిచ్చుక నూరన్న, ఊటుకూరు చిన సర్వేశ్వరరావు, కొలెపు సుబ్బారావు, అందె సంకన్న, మాడెం నారాయణమూర్తి, తిప్పా వరసింహాదులు. ఇంకా సలుసర్ని కోఆప్టు చేసుకొనుటకు తీర్మానింపబడింది.

ఏలూరు

స్థానిక గోసంరక్షణసమితి ఆవరణలో, సమితివారిచే జరపబడిన గోపాష్టమీవార సందర్భంలో శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారి అధ్యక్షతన క్రింద బహిరంగసభ జరిగింది. సభలో ప్రభుత్వంవారు రాష్ట్రమంతా గోవధ నిషేధించాలనీ వృద్ధగోమాతలకుపచ్చిక బుట్టలు ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వమూ, స్థానిక సంస్థలూ గోసంరక్షణ చర్యలను విరివిగా పరిశీలించాలనీ, పచ్చిక బయళ్ళకు ఏర్పాటు చేయాలనీ, గోసంరక్షణ సమితులను రెవెన్యూ స్థానికసంస్థల విధింపునుండి మినహాయించవలసనీ కోరుతూ తీర్మానాలు అంగీకరించబడ్డాయి.

పశుపతి తిమ్మరాజు, అప్పుకొండ్ల శాస్త్రిగారు నిషేధింపవలసినదిగా కూడా తీర్మానింపబడింది.

ముద్దాయికి విధింపవలసిన జరిగిందికాబట్టి ఒక సంవత్సరానికు పన్ను చెల్లించలేదనే నేరంమీద ముద్దాయిని రెండుమాసాలు శిక్షించడానికి వీల్లేదనీ, అంగువల్ల ముద్దాయిపై విధించవలసినదర్యాప్తు ఆ మాజిస్ట్రేటుకే న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ముద్దాయితరఫున అడవి రామారావుగారు, ప్రభుత్వం తరఫున పబ్లికు ప్రాసిక్యూటర్ వి. టి. రంగస్వామిగారు వాదించారు.

శ్రీ ఆచార్య కృపలానిగారు

మదరాసు, నవంబరు 24: ఆంధ్ర జిల్లాలందు ఎన్నికల ప్రచారం నిమిత్తం పర్యటన గానించిన కే. యం, పి. పార్టీ అధ్యక్షులు శ్రీ ఆచార్యకృపలానీగారు బెంగుళూరు వచ్చుటకు యీ వారం మధ్యాహ్నం మీనంబాకం విమానాశ్రయంలో కొంతసేపు ఆగినారు. వారితో ఆంధ్ర ప్రజా పార్టీ నాయకులు శ్రీ టి. ప్రకాశం పంతులుగారు కూడా వచ్చారు.

శ్రీ కృపలానీగారు రేపు అనంతపూరువల్లి నవంబరు 26 వ తేదీ ఉదయం మదరాసు వస్తారు. 30 వ తేదీవరకు వారు తెలుగు నాడులో పర్యటిస్తారు. తమిళ ప్రజాపార్టీకి చెందిన శ్రీ ఏ. ఆర్. వి. ఆచార్ గారు శ్రీ కృపలానీగారిని విమానాశ్రయంలో కలుసుకొని ఎన్నికల విషయాలను గూర్చి చర్చించారు.

పాకిస్తానుకు ఇండియా ఉప్పు

కలకత్తా, నవంబరు 22: తూర్పు పాకిస్తానుకు మరొక 30,000 మణుగుల ఉప్పును సప్లయిచేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. 4 లక్షల మణుగుల ఉప్పు యీ మాసారంభంలో నే భారతప్రభుత్వం పాకిస్తానుకు ఇవ్వవందుకు వేరేకేసులో జరిమానా రవాణాచేసింది.

గ్రంథాలయాలే ప్రజల విశ్వవిద్యాలయాలు

గుంటూరు మండల గ్రంథాలయ మహాసభలో ప్రముఖుల ప్రసంగాలు

తెనాలి, నవంబరు 20: "స్వాతంత్ర్యం పొందిన మనదేశంలో ప్రతి వారికీ భావస్వాతంత్ర్యం ఏర్పడాలి. ఇందుకు గ్రంథాలయాలే పరమౌత్కృష్ట సాధనాలు. గ్రంథాలయాలు ప్రజల విశ్వవిద్యాలయాలుగా యాపాందాలి. ప్రజల బ్రతుకులకు విజ్ఞానవంతములు చైతన్య పూరితములు చేయగల గ్రంథాలయోద్యమంలో యువకులు అతి ఉత్సాహంతో పాల్గొనాలి" అని సంగం జాగర్లమూడి గ్రామంలో కనుపర్తి వరలక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగిన గుంటూరు మండల గ్రంథాలయ మహాసభను ప్రారంభించే సందర్భంలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు. గ్రంథాలయోద్యమానికీ, రాజకీయ వుద్యమాలకుగల సంబంధాన్ని వివరించి, ఒకనాడు ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమాన్ని మహోధృతిగా నడిపిన యువకులు చేసిన రాజకీయ వుద్యమాల పాలైనారనీ, యిప్పటి యువకులను గ్రంథాల యోద్యమం ఆకర్షించలేక పోతున్నదనీ గోవాల కృష్ణయ్యగారు వివరించారు. గ్రంథాలయమంటే ఒక పవిత్ర దేవాలయంగా పరిగణించాలి కానీ, అందు పాఠకుల నైతిక స్థాయిని కృంగదీసే రచనల కంటేనూ తావు యీయరాదని హెచ్చరించారు.

అహ్వాన సంఘం తరఫున అధ్యక్షుడు నారాయణం శ్రీనివాసాచారులు గారు ప్రతినిధులకు స్వాగతమిస్తూ, గ్రంథాలయాల ప్రయోజనాలను ప్రజలలో ప్రచారం చేసేందుకుగాను తిరిగి మండల గ్రంథాలయ సంఘాలను నిర్మించి, నిర్మాణాత్మకమైన కృషి జరిగేటట్లు చూడవలసిందిగా గ్రంథాలయాభిమానులు, భాషాసేవకులు, వయోజన విద్యా ప్రచారకులను కోరారు.

అధ్యక్షుడు కీలంనుంచి కనుపర్తి వరలక్ష్మమ్మగారు ప్రసంగిస్తూ, గ్రంథాలయోద్యమం పర్వతో సుఖాభివృద్ధి పొంది వాడవాడల సరస్వతీ దేవి ఆలవాలమైన గ్రంథాలయాలు నెలకొనాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. గ్రంథాలయ స్థాపన పోషణల విషయంలో గల సాధక బాధకాలను వివరిస్తూ ప్రభుత్వం గ్రాంటులయిచ్చే పద్ధతి అనుకూలంగా వున్నదనీ అనేక గ్రంథాలయాలవారు యీ గ్రాంటులకోసం పడవలసిన పాట్లన్నీ పడలేక, అడిగటమే మానివేస్తున్నారనీ విమర్శించారు. అంతేకాక పెద్ద గ్రంథాలయాలకు పెద్ద గ్రాంటు, చిన్న జాతికి చిన్న గ్రాంటు అని నిర్ణయించినందువల్ల చిన్న గ్రంథాలయాలు ఎల్లప్పుడూ చిన్నవిగానే వుండిపోతున్నాయని విమర్శించారు. వయోజనులందరూ విద్యావంతులు కావలసిన పూర్వమే వోటింగ్ హక్కు పొందిన కారణంగా నిరక్షరాస్యులైన వీరు కులతత్వాలకు అర్థపలోభాలకు లొంగిపోయే దుష్పరిణామం వుండవచ్చునని హెచ్చరించారు. శరణు రామస్వామి చౌదరి అడుసుమిల్లి శ్రీనివాసరావు, కొమ్మా సీతారామయ్య, నల్లా వెంకటసుబ్బారావుగార్లు కూడా ప్రసంగించారు.

సమావేశం గ్రంథాలయోద్యమంలో కృషిచేసిన కీ. శే. కాపాడి కస్తూరి కుటుంబరావుగారి పేరిట నిర్మితమైన పందిరిలో జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధులలో శరణు రామస్వామి చౌదరి, ముదిగొండ వీరభద్రమూర్తి, కొమ్మా సీతారామయ, పాతూరి నాగభూషణం, వాళ్లపల్లి వరప్రసాదరావు, కొత్రిపాటి వెంకటసుబ్బారావు ప్రభృతులు వున్నారు. విషయ నిర్ణయ సభాసంతిగం శరణు రామస్వామి చౌదరిగారి అధ్యక్షతన గుంటూరు మండలి గ్రంథాలయ సర్వసభ్య సమావేశం జరిగింది.

ఆంధ్ర గ్రంథాలయోద్యమంలో పనిచేసిన కీర్తిశేషులు మారేపల్లి రామచంద్రకవి, భూపతిరాజు తిరుపతిరాజు, వడ్లమూడి వెంకటరత్నం, కొవిటి సాంబశివరావు, కాపాడి కస్తూరి కుటుంబరావుగార్ల మృతికి సంతాపతీర్మానాలు చేశారు. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ మహాసభ 1952 ఏప్రిల్ లో జరుపనిశ్చయించారు. చాగలమర్రిలో జరిగిన 28 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభవారు మద్రాసు పౌర గ్రంథాలయ చట్టానికి సంబంధించి చేసిన తీర్మానాలను యీ సభవారు బలపరచి, వాటిని వెంటనే అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి జిల్లాలోనూ వయోజన విద్యాప్రచారానికి ఒక మోటారువాను యీయాలని, యీ వానితో సంచారం చేసేవారు ముందుగా ఆయా మండల గ్రంథాలయ సంఘాలతో సంప్రదించాలనీ కోరుతూ మరొక తీర్మానం చేశారు.

నూతన కార్యవర్గానికి అధ్యక్షుడుగా శరణు రామస్వామిచౌదరి, ఉపాధ్యక్షులుగా పూటుకూరి లక్ష్మీకాంతమ్మ, కార్యదర్శిగా అడుసుమిల్లి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా పిన్నమనేని వెంకటపున్నయ్య, సభ్యులుగా వావిలాల గోపాలకృష్ణయ్య, చావలి రామచంద్రరావు, గుండి మేడ విశ్వనాథశాస్త్రి, వంకాయలపాటి లక్ష్మీనారాయణ, ప్రభృతులు ఎన్నికైనారు. (స్వ. వి.)

సర్వజన విద్యాప్రదాయిని పుస్తక భాండాగార వార్షికోత్సవము

తెనాలి నవంబరు 19: సంగంజాగర్లమూడి గ్రామంలోని సర్వజన విద్యాప్రదాయిని పుస్తక భాండాగార వార్షికోత్సవము యీ 17వ అదుసుమల్లి శ్రీనివాసరావుగారి అధ్యక్షతను జరిగింది. వీరమాదనేని సంగశేశ్వరరావుగారు సభను ఉపక్రమించారు. కొత్తి రత్నకుమారి దైవప్రార్థనతో సభ ప్రారంభమైనది. ఆహ్వాన సంఘాధ్యక్షులు నారాయణం శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షులు శ్రీనివాసరావుగారికి స్వాగతి పత్రం సమర్పించారు. ఆంధ్ర గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణంగారు అధ్యక్షుని సభికుల కెరుక పరచారు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కొత్త రామకృష్ణయ్య వార్షిక నివేదికను జదివారు. ముదికొండి వీరభద్రమూర్తి యలమంచిలి వెంకటప్పయ్య చౌదరి, పాతూరి నాగభూషణంగారు గ్రంథాలయోద్యమ ప్రభావమును గూర్చి ఉపన్యసించారు.

యీ సమావేశంలో స్థానిక ప్రముఖులు కొత్త భావయ్య చౌదరి, చింతలపాటి భావయ్య చౌదరి ప్రభృతులు పాల్గొన్నారు. రాత్రికి అభ్యుదయ నాటకమంపెలి (పెల పాడు) సీతారామ నాట్యమంపెలి (సుద్దపల్లి) ఆంధ్రాకాంతి థియేటర్ (పెదరావూరు) సంఘాలు నాటకాలు ప్రదర్శించారు. బి. వి. పట్టాభి వెంకటరాయయ్యగారి అధ్యక్షతన నాటకాలు ప్రదర్శింపబడ్డాయి. స్వ. వి.

కొమింటాంగ్, జపనీస్ సేనలకు అమెరికా శిక్షణ

లండన్ పత్రిక ఆరోపణ

లండన్, నవంబర్ 23: కొమింటాంగ్ చైనా ప్రభుత్వసేనలు, జపానీయులు ఉన్న నాలుగు దీవిజన్లకు కొరియా దక్షిణభాగంలోనూ, ఒకినావాలోనూ అమెరికను శిక్షణ ఇస్తున్నట్లు లండన్ పత్రిక ఈవనింగ్ పోస్టు నిన్న ప్రకటించింది. ఈ సేనల్లో 50 వేలమంది కొమింటాంగ్ సైనికులు, 25 వేలమంది జపాన్ మాజీ సైనికులూ ఉన్నారని టోక్యోనుంచి వార్తలు వచ్చినవని ఆ పత్రిక తెలియజేస్తున్నది.

కొమింటాంగ్ సేనాని జనరల్ లీజెన్ సెప్టెంబరులో ప్రత్యేకంగా ఒకినావా వెళ్లినట్లూ, జపాన్ అక్రమణ సమయంలో ఫార్మోజా గవర్నర్ గా ఉన్న ఎడ్మిరల్ సనకటానీ ఒకినావాలోని కొమింటాంగు సేవల పలహారగా నియమింపబడ్డారని ఆ పత్రిక తెలియజేసింది.

కొమింటాంగ్ విమాన సేనాని హెచ్చరిక

వాషింగన్, నవంబరు 23: కొరియాలో యుద్ధవిరమణ సంప్రతింపులు విఫలమయితే అమెరికా అక్కడి విమానయోధాన్ని తీవ్రతరం చేయాలని అమెరికను విమానబల పర్యవేక్షణ జనరల్ వాండెన్ బెర్గు వేడిక్కడి రేడియోద్వారా కొరియాలో ఉద్ఘాటించారు.

"ప్రస్తుత సంప్రతింపులలో మనం మంచూరియాలో ఉన్న కమ్యూనిస్టు విమాన స్థావరాలమీద బెబ్బలు కొట్టేదీ లేనిదీ తేలిపోతుంది. ఇటీవల జరిగిన పరిశోధనల ఫలితంగా యుద్ధరంగంలో వాడదగిన అటం ఆయుధాలు విమాన బలానికి లభించినవి" అని ఆయన అన్నారు.

మదరాసు, నవంబరు 25: ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నెల్లూరు జిల్లా నుండి 26 ఉదయం మదరాసు వచ్చి నవంబరు 30 తేదీన ఏలూరు వెడతారు. అక్కడ నుంచి డిసెంబరు 2 వ వచ్చి 3 తేదీన చిదంబరం వెళ్లి రేపు తిరిగి వస్తారు. ఆరాత్రే బయలుదేరి వాల్తేరు వెడతారు.

మండలి గ్రంథాలయ సర్వసభ్య సమావేశం జరిగింది.

ఆంధ్ర గ్రంథాలయోద్యమంలో పనిచేసిన కీర్తిశేషులు మారేపల్లి రామచంద్రకవి, భూపతిరాజు తిరుపతిరాజు, వడ్లమూడి వెంకటరత్నం, కొవిటి సాంబశివరావు, కాపాడి కస్తూరి కుటుంబరావుగార్ల మృతికి సంతాపతీర్మానాలు చేశారు. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ మహాసభ 1952 ఏప్రిల్ లో జరుపనిశ్చయించారు. చాగలమర్రిలో జరిగిన 28 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభవారు మద్రాసు పౌర గ్రంథాలయ చట్టానికి సంబంధించి చేసిన తీర్మానాలను యీ సభవారు బలపరచి, వాటిని వెంటనే అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి జిల్లాలోనూ వయోజన విద్యాప్రచారానికి ఒక మోటారువాను యీయాలని, యీ వానితో సంచారం చేసేవారు ముందుగా ఆయా మండల గ్రంథాలయ సంఘాలతో సంప్రదించాలనీ కోరుతూ మరొక తీర్మానం చేశారు.

నూతన కార్యవర్గానికి అధ్యక్షుడుగా శరణు రామస్వామిచౌదరి, ఉపాధ్యక్షులుగా పూటుకూరి లక్ష్మీకాంతమ్మ, కార్యదర్శిగా అడుసుమిల్లి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా పిన్నమనేని వెంకటపున్నయ్య, సభ్యులుగా వావిలాల గోపాలకృష్ణయ్య, చావలి రామచంద్రరావు, గుండిమేడ విశ్వనాథశాస్త్రి, వంకాయలపాటి లక్ష్మీనారాయణ, ప్రభృతులు ఎన్నికైనారు. (స్వ. వి.)

పాకిస్తాను జనపనార, ఇండియాకు అధిక సప్లయి

కరాచీ, నవంబరు 22: భారతదేశానికి పాకిస్తాను జనపనారను 1 లక్ష 60 వేల టన్నులను సప్లయి చేయుటకు అంగీకరిస్తూ పాకిస్తాను నేడు ప్రకటించింది. ఈ పరకును 29-2-1952 తేదీలోగా పాకిస్తానునుంచి దిగుమతి చేసికోవచ్చు. 28-6-1951 తేదిని 1 లక్ష 45 వేల టన్నుల జనపనారను సప్లయిచేయుటకు పాకిస్తాను సమ్మతించింది. అదీగాక, యిప్పుడు అదనంగా పై కెప్పిన 1 లక్ష 60 వేల టన్నులను సప్లయి చేయుటకు వాగ్దానం చేసింది. 1951 సం॥ ఫిబ్రవరిలో వ్రాసికోబడిన ఇండియా పాకిస్తాను వర్తకపు ఒడంబడిక ప్రకారముగా భారతదేశానికి 25 లక్షల బేళ్ళ జనపనారను సప్లయి చేయుటకు ఒప్పందం చేసుకున్నవి.

అమెరికా పరస్పర భద్రతా సంధి

పారిస్, నవంబరు 23: అమెరికా పరస్పర భద్రతాచట్టంపై బ్రిటన్ రాజ్యసమితిలో చర్చించాలంటూ సోవియెట్ యూనియన్ ఆధ్వర్యం చేసినది. అట్టి విషయాలను సమితి ఎజెండాలో చేర్చాలని ఇతర దేశాలు చేసే అభ్యర్థనలను అమెరికా ప్రతిఘటించదని ఆ ప్రతినిధి అన్నారు.

గోపాలరెడ్డిగారి పేరు ఉపయోగించి మోసం

సత్తెనపల్లి సమీపంలో మాజీ కాన్‌స్టేబిల్ అరెస్టు

సత్తెనపల్లి, నవంబరు 24: ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి పేరు వాడినవని చెప్పి చాగంటివారిపాలెంలోని కె. రామకృష్ణారెడ్డిగారిని మోసం చేయబోయిన అరసా భూషణం అనే మాజీ పోలీసును సబ్ యిన్‌స్పెక్టరు కె. జగ్గయ్యనాయుడుగారు నిన్న అరెస్టు చేశారు. నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల వినుకొండ తాలూకాలలో లారీ రూటుకు పర్మిటు యిప్పించేందుకు రు. 3 వేలు కోరుతూ గోపాలరెడ్డిగారి పేరు వ్రాసినట్లు రోంగ పంతకంతో ఒక వుత్తరాన్ని కూడా యీతడు తెచ్చాడట. ఈ విషయం తెలిసిన వెంటనే సబ్ యిన్ స్పెక్టరుగారు అప్పలానికి వెళ్లి భూషణాన్ని అరెస్టుచేసి అతని నిపద్దనున్న జాబును స్వాధీన పరుచుకొన్నారు. దర్యాప్తులు చురుకుగా జరుగుతున్నవి. (స్వ. వి.)

ఆకలిబాధకు తాళలేక ఆత్మహత్య

మహబూబాబాదు, నవంబరు 22: కేసముద్రం రైలు స్టేషనుకు చెందిన ఒక ముస్లిం యువతి 20 వ తేదీ రాత్రి 8 గం. కు తన యింటి వెనుక అవరణంలో ఉన్న ఒక పందిరికర్రకు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఆహారపదార్థాలు దొరక్క ఆయింటిల్లిపాది వారం రోజులుగా పస్తుపడి ఉన్నట్లు తెలిసింది. నలుగురు పిల్లలను భర్త మెడకు కట్టి ఆమె తిరగారి తాను చూచికొన్నది.

క్రీడా రంగం

స్వీడిష్ ఫుట్‌బాల్‌జట్టు పర్యటన సమాప్తి

కలకత్తా, నవంబరు 24: స్వీడిష్ ఫుట్‌బాల్ క్లబ్ గోటెన్‌బర్గ్ జట్టుకు ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టుకు వేడిక్కడి జరిగిన ఆట డ్రా అయినది. ఉభయ పక్షాలవారు చెరొక రెండు గోలులు చేశారు. స్వీడిష్‌జట్టు ఇండియాలో ఆడే ఆఖరిఆట ఇది.

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

బొంబాయి, నవంబరు 24: నేటి పాయంకాలం కూపరేజ్ లో అర్యన్సు జట్టుకు ఇండియా కల్చర్ లీగు జట్టుకు జరిగిన ఫుట్‌బాల్ ఆట డ్రా అయినది. ఉభయ పక్షాలవారు చెరొక గోలు చేశారు. గోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు సెమిఫైనల్స్‌లో ఓడిపోయే జట్టులకు జరిగేఆట ఇది. ఈఆట డ్రా అయినకారణంచేత డా స్సేజ్ కప్‌ను ఆ ఉభయ పక్షాలకు సంయుక్తంగా బహూకరించడమైనది.

ఇండియాకు మాస్కో డైనమోస్‌జట్టు రాక

కలకత్తా, నవంబరు 24: సుప్రసిద్ధ రష్యన్ ఫుట్‌బాల్‌జట్టు "మాస్కో డైనమోస్" వచ్చే డిసెంబరులో ఇండియాకు రానున్నట్లు వేడిక్కడి తెలుస్తున్నది. అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య మాస్కో డైనమోస్ జట్టు రాకపట్ల హర్షం వెలిబుచ్చినది. జనవరి రెండవ వారంలో ఇండియాకు రావలసినదని డైనమోస్‌జట్టును ఆధ్యక్షులు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పంకజ్ గుప్తా ప్రకటించారు.

రేడియో

నవంబరు 27 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7.15 మద్రాసు (బి) వరి 7.30 మద్రాసు వరి 7 ఆంగ్లమున వా॥.

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు హిందీపాఠము వైద్యోపకరణములు ఎప్పుడే ప్రసంగం 1 మద్రాసు (బి) వరి 1-30 మద్రాసు (ఎ) వరి 1.40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరి 2 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కవిత స్వాధ్యాయము. లావము ప్రసంగం సంగీతరచన రీతులు. లావణి ప్రసంగం 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సుభాషితకావ్యములు పోతన భాగవతము ప్రసంగం బృందగానము నామము మహిమ గురు హోప్ అగ్రమ ప్రసంగం

సా॥ 5-30 వి. రమణమూర్తి 5.50 కోటి వల్లి ప్రకాశరావు పయోధిలా. 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఏకతమండలి (బి) ఆర్ బాలసర్వతి 6-30 గ్రామముల కార్యక్రమం వ్యవసాయంగోష్ఠి విద్యాహీన మహమ్మద్ హుమాయూన్ సాబాబు మర్రివేదిరిగో జాన పదగీతం విశేషాలు ప్రకటనలు దరలు వాలావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం గోష్ఠిగానము 7-30 సంగీత కచేరి 7 45 అయిదక్రమ జాతరాతి త్రివుతరాశ మిశ్రగతి. 8 పి. రమణకుమారి 8 30 కోటివల్లి ప్రకాశరావు 9 ఆంగ్లమునవా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం 9 30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 హ్యాగలము 7-30 వి. పద్మనాభశాస్త్రి ఆంగ్లమున వా॥.

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 1 మహాభారతంలో బలరామునికి పాట శ్రీ చరిత్ర పురాతన గ్రీసు దేశములో ప్రసంగం ఎం. రుక్మిణి దిగువని వాద్యము సౌందర్యసాధన వగత అవరణములో కొన్ని కొత్త సమాచారాలు ప్రసంగం టి. లక్ష్మి 1.30 ఏకతమండలి (బి) పి ఎస్. జయరామన్ వి. కృష్ణమూర్తి సుధీర దేవవర్మ 1.40 హిందీలో వా॥ 1.50 ఫిలిం సంగీతం (బి) పొదమిని. రాజాక్రమ అల్మోర్ రంగా 2.10 (బి) వరి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (బి).

సా॥ 5-30 మద్రాసు వి. వక్కిల వి. స్వామి వయోధిలా. 6 ఆంగ్లమున వా॥ 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 పి. ఎస్ రామకృష్ణరావు 7 రంగన్ (బి) 7.30 తమిళమున ప్రసంగం 7.45 పొన్నూరి ఎ. జి. సుబ్రహ్మణ్యం తిరువనం

హైదరాబాద్ కాంగ్రెసు అభ్యర్థినిపై చుప్పర్య

నామినేషన్ దాఖలు సమయములో సంఘర్షణ

సికింద్రాబాదు, నవంబరు 24: హైదరాబాదు శాసనసభకు మఖల్ ఆత్మకూరునుంచి కాంగ్రెసు అభ్యర్థినిగా నిర్ణయింపబడిన శ్రీమతి శాంతాబాయి తిల్పల్కర్ నామినేషన్ పత్రం దాఖలు చేయడానికి ఆ నియోజకవర్గానికి వెళ్లగా అక్కడ ఆమెకు ఒక వింత సంఘటన ఎదురైంది. అసలామె సొంత కాపురస్థలం హైదరాబాదు. "మీ ఊరినుంచే ఎందుకు నిలబడలేదు? మా ఊరి కెందుకు వచ్చావు" అని అక్కడి వాళ్లు కొందరు ఆమె నడిగారట. అంతితో ఇరుపక్షాలవారికీ ఘర్షణ జరిగింది. తుదకు ఆ అభ్యర్థిని పైన కొందరుచేయి కూడా చేసుకొన్నట్లు తెలిసింది. ఎలాగోచేసి ఆమె సకాలంలో సవ్యంగా తన నామినేషను దాఖలు చేసింది. ఈ దురాగతం సంగతి ఆమె ఆ జిల్లా పోలీసుల కూ సంస్థాన కాంగ్రెసుకూ తెలియజేసింది

హైదరాబాద్ శాసనసభకు నామినేషన్లు

హైదరాబాదు, నవంబరు 24: మిగిలిపోయిన నియోజకవర్గాల్లో నిన్న రాత్రి తెలిసిన నామినేషన్ల వివరాలివి:

చించోలీ:—జి. రామాచారి (కాం), వాసికిషన్, శంకరప్ప (స్వ).

ఔసా:—దేవసింగ్ చౌహాన్ (కాం), శివరావు (సో), దత్తాత్రేయ (మహాసభ), దిగంబరరావు (పి డబ్ల్యు).

హన్నూరు:—శ్రీనివాసరావు (కాం), ఆర్. వి. లిఖిత్ (సో), రిజర్వుడు-శంకరజీత్ (కాం), మల్లికార్జున్ (సో), లక్ష్మణరావు (డి), విఠల్ రావు కంబ్లె (షె. ఫె.).

మెదక్:—ఆర్. వెంకటేశ్వరరావు (కాం), కిషన్ రావు (డి) పర్మిళ సత్యయ్య (స్వ).

కొనారం:—యస్. మనోహరరావు (కాం), మల్లారెడ్డి (సో), కొండలరెడ్డి (స్వ).

ఆసిఫాబాదు:—కొండా లక్ష్మణ్ (కాం), యం. రావు(సో), వాగయ్య రెడ్డి(స్వ) రిజర్వుడు-కాశీరాం (కాం) అవిమెంగు (సో).

సిర్పూరు:—సత్యనారాయణరావు (కాం), బుచ్చయ్య (సో), హరిహరిరావు (స్వ).

ముంధేవ:—రఘునాథ్ కాచె(కాం) జి. శ్రీరాములు (సో).

తాండూర్ సేడెం:—ప్రాణేశాచార్య (కాం), సిద్ధరామప్ప (సో), తుకారాం (స్వ).

పత్రి:—రామారావు (కాం), కంకరప్ప (సో), గోపీనాథ రావు (స్వ), పండితరావు (పి. డబ్ల్యు).

పరుటూరు:—అనీసుర్ రహమాన్ (కాం), విఠ్ఠలరావు (డి), భీమరావు (స్వ), అంకుశరావు (పి. డబ్ల్యు).

జింటూరు:-సుందర్లాల్ (కాం) భుజంగరావు (పి. డబ్ల్యు). వినాయకరావు (డి).

ఖండేర్:—గోవిందరావు మోతే (కాం), భీమదాసరావు (సో), శామరావు (పి. డబ్ల్యు), రిజర్వుడు-మాధవరావు (కాం), మోహనరావు (స్వ).

ఆంధ్రరాష్ట్ర సమస్య : కృపలానీ సూచన

కాకినాడ, నవంబర్ 22: ప్రజాపార్టీ నాయకులు ఆచార్య జె. బి. కృపలానీ, ప్రకాశం పంతులుగార్లు నిన్నటికి వచ్చినప్పుడు రాత్రి 10 గంటలకు ఆరంభమైన సభలో ప్రసంగిస్తూ తాము పోయిన ప్రతిచోటా ఆంధ్రరాష్ట్రాన్ని గూర్చి ప్రశ్నిస్తున్నారని కృపలానీ చెప్పారు. ఈ సమస్యా పరిష్కారం తమ చేతిలో వుంటే నే ఆంధ్రులు కాని, తమిళులు కాని రాయలసీమవారు కాని లేని ఒక వుపసంఘాన్ని నియమించి వారి ద్వారా వెంటనే పరిష్కారం చేసి వేయగలమన్నారు. కంట్రోళ్లు తొలగిస్తే కనువు పరిస్థితులు వుండవని ప్రకాశంగారు అన్నారు.

తాడేపల్లిగూడెం

కృపలానీగారు యిక్కడకు వచ్చిన సందర్భంలో ప్రజా పార్టీ తరఫున ఆయా నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులలో దిగువ పేర్కొన్నవారు పార్టీ నిధికి విరాళాలు సమర్పించారు. ముళ్లపూడి వారిశ్చంద్రరావు (తణుకు) రు 116/-; భూపతిరాజు సుబ్బతాతరాజు (భీమవరం), ద్వారంపూడి బసివిరెడ్డి (పెనుగొండ) పసల సూర్యనారాయణరావు (అలంపురం) ఎస్. కె. వి. కృష్ణావతారం(తాడేపల్లిగూడెం) గార్లు తలా రు 100/- లు యిచ్చారు. వీరుగాక ఇరవయంటే రంగాభాయ్యలు. యెర్రగిరి వీరరాఘవులుగార్లు 86 చందా యిచ్చారు. మొత్తం వేయి రూపాయల వరకు ప్రోగైనాయి. ససలసూరనంద్రరావుగారు వాగరత్నము భవనంలో కృపలానీ, ప్రకాశంగార్లకు విందు చేశారు. (స్వ. వి.)

చిలకలూరిపేట

కృపలానీ, ప్రకాశంగార్లు యిక్కడకు యీ 20 వ వచ్చారు. పంచాయతీ బోర్డు తరఫున అధ్యక్షులు మైలవరపు గుండయ్యగారు కృపలానీగారికి పన్నాపత్రం సమర్పించారు. కృపలానీగారు ఒక గంటసేపు తమ పార్టీ ఆశయాలను గూర్చి వుపన్యసించారు.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.

తూర్పు గోదావరిజిల్లాలో ఆచార్య కృపలానీ సంచారం—రాజమహేంద్రవరంలో ప్రజాపార్టీ నాయకులకు పురప్రముఖుల స్వాగతం.

చైనా సంస్కృతి రాయబారవర్గానికి మద్రాసు విశ్వవిద్యాలయమువారు ఏర్పరచిన స్వాగతసభలో రాయబారవర్గ నాయకుడు చెంగ్ చిక్‌తో సమాధానమిస్తున్న చిత్రము.

రష్యాకు అమెరికాలో వాణిజ్యసౌకర్యాలరద్దు

ప్రెసిడెంట్ ట్రూమన్ ఉత్తరువు

కీవెస్టు, నవంబర్ 23. పరస్పర వాణిజ్య బడంబడికల కింద రష్యా, పోలెండ్ లకు ఇవ్వబడిన వాణిజ్య సౌకర్యాలన్నిటిని రద్దుచేయవలసిందిగా ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఉత్తరువు చేశారు.

జెకోస్లావేకియా, హంగరీ, బల్గేరియా, చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలకు యీ సౌకర్యాలు ఇంతకు ముందే రద్దు చేయబడినవని ట్రూమన్ కార్యదర్శి పార్డ్ నేడు విలేరించారు. ఈ ఉత్తరువులు కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారానికి ఆటంకం కలిగించే ఉద్దేశంతో చేయలేదనీ, వ్యాపారంలో ఇంతవరకూ ఇస్తున్న ప్రత్యేక సదుపాయాలు మాత్రమే రద్దు చేయబడినవనీ ఆయన తెలియజేశారు.

ఉత్తరం బట్వాడాకు పుష్కరంకూడా చాలదు!

హుబ్లి, నవంబర్ 24: యెల్లప్ప మిస్త్రీ అనే వ్యాపారస్తుడు గదిగ్ నుంచి 1-12-1938 వ తేదీన బెజవాడలోని ఒక వ్యాపారస్తుడికి ఒకఉత్తరం వ్రాశారు. అది వెంటనే చిగుళ్లవాడారునికి చేరటానికిబదులు, 12 ఏళ్ల పైచిలుకుగడిచినతరవాత, 30-10-51వ తేదీన యెల్లప్పగారికి తిరిగివచ్చింది.

టిబెట్టు-ఇండియారస్తా

కాలింపాంగు, నవంబరు 23: ఇండియానుంచి టిబెట్టు ముఖ్యపట్టణమైన లాసాకు పోయే మార్గంలో మూడో ప్రధాన పట్టణమగు గ్యాంట్సేవద్ద త్వరలోనే చైనా ప్రభుత్వమొక విమానాశ్రయమును నిర్మింపబోవు చున్నది. ఇండియానుంచి టిబెట్టుకు వేయబడిన టెలిగ్రాఫ్ తీగలైను భారత ప్రభుత్వమునకు చెందినదే. ఈ టెలిగ్రాఫ్ లైనుమీద గ్యాంట్సే అనే టెలిగ్రాఫ్ స్టేషను ఇండియా ప్రభుత్వానికి చెందిన కడపటి టెలిగ్రాఫ్ స్టేషను చైనా ప్రభుత్వం ఇంకా రెండు విమాన స్థానములను (1) లాసా వద్దను (2) ఫలిజోంగు వద్దను నిర్మించి దలంచినది. గ్యాంట్సే వద్దకు 500 కమ్యూనిస్టుచైనా సైనికులు వచ్చారు.

టిబెట్టులో చాలా ముఖ్యమైన వర్తక కేంద్రమగు పీం పెంచా అనే డోరికి చైనా కమ్యూనిస్టు సేనలు హాయువ్యప్రాంతాలనుండి 920 మైళ్లు ప్రయాణంచేసి చేరినవని పెకింగు రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

లూడియానా వద్ద విమాన పతనం

అంబాలా, నవంబరు 24: భారత విమాన దళానికి చెందిన విమానం ఒకటి నేడు లూథియానా సమీపంలో కూలిపోయినట్లు, దానిలోవున్న నైజామునవాబు మరణించినట్లు ఇక్కడికి వార్తవచ్చింది. ఈ విషయాన్ని ఇంకా అంబాలాలోని వైమానిక కార్యాలయం ధృవపరచలేదు.

రాష్ట్రశాసనసభకు మరికొన్ని నామినేషన్లు

మద్రాసు నవంబరు 23: ఈ 21 వ ఆయా నియోజకవర్గాలలో దిగువ నామినేషన్లు కూడా దాఖలైనవి.

రాష్ట్రశాసనసభ

నెల్లూరు జిల్లా

ఉదయగిరి— మద్దూరి చిన్నారెడ్డి (సో) ఆత్మకూరు- గంగవరపు తిరుపతి నాయుడు (కాం) జి. పి. కొండయ్య (కమ్యూ)

కావలి- ఎస్. బి. బెంజమిన్ పుచ్చలపల్లి వెంకట రామిరెడ్డి. పి. రాఘవరెడ్డి (స్వ)

కోవూరు- కత్తుల రమణయ్య (సో) బొమ్మశేషారెడ్డి, ఏ సుబ్బరామిరెడ్డి, యార్ల యానాదయ్య, సుబ్రహ్మణ్యం (స్వతంత్ర)

నెల్లూరు- మెంట్రా రాజగోపాలరెడ్డి, జి. కృష్ణారావు (స్వ.)

రాపూరు- బట్టిపాటి రామిరెడ్డి (కాంగ్రెసు).

దర్శి- పానికొమ్ము కోటిరెడ్డి (కాంగ్రెసు)

కందుకూరు- పెంచు రామనాయుడు (కాం) దివి కొండయ్య ((ప) కుంచాల సుబ్బయ్య (స్వ) ఎస్. కాశిరెడ్డి (కమ్యూ) బి. పెరుమాళ్ళనాయుడు.

అనంతపురం

హిందూపురం—జి. శివశంకరరెడ్డి [కాం] కె. వి. శ్రీనివాసరెడ్డి [ప్ర] కె. ఎస్. నారాయణరెడ్డి [సో] బి. వెంకటస్వామి [హిందూ మహాసభ] కట్టావెంకటశేషయ్య, ఎం. కదిరప్ప, రామారావు [స్వ] కె. రామకృష్ణారెడ్డి [కాం]

మడకశిర—శ్రీమతి జె. వెంకటశివమ్మ [కాం] పి. ఎ. ఆనందకృష్ణయ్య, ఆర్. కె. నాగేశ్వరరావు, పూలప్ప, ఎస్. బందీరెడ్డి, హనుమంతరాయపాలెం పాపన్న, కె. లింగన్న, ఆర్. సిద్దవగౌడ్ (స్వ) ముత్తుగేంద్రగౌడ్ ((ప) ఎ. నారాయణరావు (హిం. మ. స.)

పెనుగొండ-పి. చిదంబరరెడ్డి(కాం) పి. సూర్యనారాయణరెడ్డి ((ప) అప్పిరెడ్డి, టి. సంజీవరెడ్డి (స్వ) జె. లక్ష్మీనారాయణరెడ్డి, పి. వెంకటరామప్ప [హిం. మ. స.]

పశ్చిమ గోదావరిజిల్లా

కొవ్వూరు- జె. శ్రీనివాసశాస్త్రి, జె. సూర్యనారాయణరావు, వి. వెంకటేశ్వరరావు, పి. వీరభద్రరాజు (స్వ) సోమ ప్రభోద (కమ్యూ) రిజర్వుడు—చిన్నం ముసలయ్య, (కమ్యూ) కొలపాటి ఆదెయ్య (స్వ) తేలిపాటి వెంకన్న (నిమ్నజాతుల ఫెడరేషన్)

అలంపురం- ఎస్. కపర్ది (కమ్యూ)

నర్సాపురం- మన్నెటుల తిరుపతిరాజు ((ప) అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, ఆచంట పెదగోపాలం (కాం) నెక్కలపూడి రామారావు (కమ్యూ) పిల్లిచార్లెసు (స్వ) రిజర్వుడు - గొట్టుముక్కల వెంకన్న((ప) దారా వెంకటరత్నం (కమ్యూ) గంటా అరుణకుమార్ (సో) పాలపర్తి సరస్వతిరావు (కాం) చీకట్లపల్లి ఆశీరావు, గొట్టుముక్కల చిట్టి రాధాకృష్ణ (ప) కమ్మంశెట్టి కృష్ణమూర్తి, పడాలశ్యాసుందరరావు (కమ్యూ) వాసా సుబ్రహ్మణ్యం (స్వ)

ఉండి— ముళ్లపూడి వారిశ్చంద్రప్రసాద్, శివరామారావు, చిట్టూరి ఇంద్రయ్య ((ప) యర్రమిల్లి బసవీహారావు (సో) చిట్టూరి సుబ్బారావు (కాం) లోగల్లపు సూర్యనారాయణ కాళీ పట్టాభి కొండయ్య (స్వ) వంకా సత్యనారాయణ, కోటిపల్లి అప్పన్న [కమ్యూ]

పెనుగొండ — పడింపల్లి తిరుపతిరాజు [కాం] ద్వారంపూడి బసవిరెడ్డి [ప] కోవాల పేరిరెడ్డి, పెదపాటి వెంకటరెడ్డి, కడలి వీరదాసు, పెనుమత్సా కామరాజు, రాయిన శ్రీరామమూర్తి [స్వ] వాసంశెట్టి వీరన్న, జక్కంశెట్టి వెంకటరావు [కమ్యూ]

నిడదవోలు- అబ్బూరి బాపినీడు (కాం) పెండ్యాలరంగారావు ((ప) పామన ప్రభాకర్ (కమ్యూ) జీడిగుంట సూర్యనారాయణ, జి. శ్రీనివాసశాస్త్రి, పారిన వీరభద్రరాజు, వెరిపాల వంకటేశ్వరరావు(స్వ)రిజర్వుడు వంబూరి శ్రీనివాసరావు (కాం) మలెల రాజారావు ((ప్రజా) కిలపర్తి ఆదెయ్య, యిర్ల పాటి వెంకన్న (నిమ్నజాతుల ఫెడరేషన్) వెన్నం ముసలయ్య (స్వ.)

శ్రీకాకుళం జిల్లా

ఇచ్ఛాపురం- జనాబ్ సాబుద్దీన్ సాహెబ్. టెక్కలి- ప్రకాశ్ చంద్రశేఖరధి ((ప), కొక్కం లక్ష్మీనరసింహం [స్వ], బెండి కూర్మన్న [కాం] అట్టాడ కృష్ణమూర్తి [కృషిక్] జేదల గురవయ్య [కమ్యూ].

పాతిపట్నం—సిరిపురం అప్పలస్వామి [కమ్యూ], రిజర్వుడు మేకల సుందరనారాయణ.

కర్నూలుజిల్లా

మార్కాపురం—పి. హెచ్. రాఘవయ్య [సో], ఎన్. వెంకటయ్య[ప] ఎం. ఖాసింబేగ్, టెక్కలి రామయ్య [స్వ].

కృష్ణాజిల్లా

గుడివాడ-దావులూరి వెంకటేశ్వరరావు ((ప).

దివి (జ).చంద్ర రామలింగయ్య (కమ్యూ), రిజర్వుడు-గుంటూరు బాపనయ్య (కమ్యూ)

బందరు-డా॥ పి. ఎస్. బలపతిరావు (కాం) అంకెం వెంకటపతి (కృషిక్) గుండాబత్తుల ఆంజనేయులు (కమ్యూ).

జగ్గయ్యపేట-గరికపాటి కృష్ణమూర్తి.

బళ్లారిజిల్లా

బళ్లారి - ఆర్. వెంకోబరావు, జి. ఎ. హనీఫ్, రాయవగౌడ్, ఆర్. నారాయణరావు, బి. వి. శేషగిరిరావు, సన్నాబొడ్డ బసప్ప (స్వ) గురుబసప్ప (సో).

సిరుగుప్ప - పాలె పరమేశ్వరప్ప (కాం) పంపనగౌడ, టి. బి. కేశవరావు, హనుమంతిగౌడ, జె. మహాబలేశ్వరప్ప (స్వ)

ఆదోని (జ) టి. జి. సత్యనారాయణ చెట్టి, తిమ్మన్న, వీరపరెడ్డి, హెచ్. రామలింగారెడ్డి(స్వ) హెచ్. సత్యనారాయణ [సో] కె. ఆంజనేయులు [కమ్యూ] రిజర్వుడు కరియప్ప [సో] లచ్చన్న, సాగప్ప [స్వ].

రాయదుర్గం-ముల్లంగి చిన్నబసప్ప, ఎం. చంద్రకొంతం నాయుడు, రంగారావునిప్పాణి, కొమారరెడ్డి [స్వ.]

హొస్పేట- జె. మహాబలేశ్వరప్ప బి. జంబన్న, పి. వాగలింగయ్య, పదాతురయ్య, [స్వ] ఎ. తిరుమలరావు (సో.)పి. రామారావు (స్వ).

గుంటూరుజిల్లా

నరసారావుపేట- కె. వెంకటరెడ్డి, (కాం) డి. బ్రహ్మానందం, కె. రత్తయ్య (కమ్యూ) ఎస్. వెంకటరావు ((ప్రజా)

నిమకొండ - జి. అవంతిరామయ్య (కాం) పి. నాగయ్య ఎం. వెంకటరావు, కె. మాసుమంతిరావు, జి. వెంకట రంగారావు (స్వ) వి. వెంకటరెడ్డి [కృషిక్] పి. వి. శివయ్య (కమ్యూ) పల్నాడు- కె.బ్రహ్మానందరెడ్డి (కాం) టి. కె. సుందరరెడ్డి, ఎం. అప్పిరెడ్డి (కమ్యూ) జి. మల్లయ్య ((ప) వి. లింగారెడ్డి (కృషిక్) బి. గోపాలకృష్ణమూర్తి (స్వ).

పత్తిపాడు-ఆగిరి వీరారెడ్డి (కాం) జట్టి అంకమ్మ ((ప) యర్రబుంట్లబాటి శేషగిరిరావు, యాంద్రెడ్డి రామిరెడ్డి, డా॥ గోగి నేని కోటయ్య, దండి నాగిరెడ్డి (స్వ).

చిలకలూరిపేట-బి. నాగయ్య, కె. రంగారావు, ఎం. సుబ్రహ్మణ్యం (కమ్యూ). కె. సత్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, జి. వందనం (స్వ). ఎన్. వెంకటేశ్వర్లు ((ప) జి. సుబ్బారావు (కృషిక్).

కైకలూరు-తెంటు సత్యనారాయణ (స్వ).

ఒంగోలు—మాదాల నారాయణస్వామి [కమ్యూ] రాయపూడి ఎల్లమంద, డా॥ బి. వి. ఎల్. నారాయణ బండి కోటయ్య [స్వ] బొల్లాపల్లి రామదాసు [వెనుకబడిన జాతుల] రిజర్వుడు కనుకుర్తి మాలకొండయ్య, మేడికొండ నర్సయ్య [కమ్యూ] నుర్దుమాల వెంకటేశ్వర్లు, కొమ్ము రాఘవయ్య [స్వ[వీరేపల్లి కోట్లింగం [వెనుకబడిన జాతుల]

బాపట్ల- వెలగం లక్ష్మీసుందరరావు (ఫార్వర్డుబ్లాకు) వేములపల్లి శ్రీకృష్ణ, జోగిరెడ్డి వీరారెడ్డి, జి. ఎల్. జేనియల్ (స్వ).

హన్నూరు- కొల్లా వెంకయ్య (కమ్యూ) గుంటూరు ఎం. సి. కాలేజి ప్రిన్సిపాలు టి. ఎస్. పాలస్, గార్లపాటి కోటేశ్వరరావు, తోడేటి జాకబ్ (స్వ) సింగంశెట్టి వెంకటబలపతిరావు (ప్ర).

చిత్తూరుజిల్లా

చిత్తూరు-కె. వరదాచారి (కాం). చంద్రగిరి నియోజకవర్గంలో నామినేషను

చంద్రగిరి నియోజకవర్గంనుండి రాష్ట్రశాసనసభకు బల్లిపీడు రాజారెడ్డిగారు (స్వ) దాఖలుచేసిన నామినేషన్ పత్రంలో వారిపేరును (వారే!) రాజారెడ్డిగారు ప్రతిపాదించినట్లు, రాజారెడ్డిగారు బలపరచినట్లు వ్రాశారు.

బళ్లారిజిల్లా

బళ్లారి-వై. మహాబలేశ్వరప్ప(స్వ) గురుబసప్ప (సో)

కర్నూలుజిల్లా

కర్నూలు-ఎన్. వేంబు (కృషిక్) మండల వెంకటసుబ్బయ్య నాయుడు, పంపారెడ్డి (స్వ) కె. ఆంజనేయులు (కమ్యూ) నదిముల్లాపయ్యన్ (సో).

కృష్ణాజిల్లా

బందరు-బొప్పన హనుమంతిరావు (కృషిక్).

గుడివాడ: బొప్పన హనుమంతరావు [కృషిక్].

నెల్లూరుజిల్లా

నెల్లూరు (ఉత్తరం)—ఒంగోలు: ఏనుగ సుందరరామిరెడ్డి [కాం], పానికొమ్ము మాలకొండారెడ్డి [స్వ], పి. పి. రెడ్డి [కమ్యూ], నాగిసేని వంకయ్య, మరుపూరు ముక్కంటిరెడ్డి, టి. రామకృష్ణయ్య, మారెల్లి వీరాస్వామి, పిడిముక్కల ప్రకాశరావు, కొంపల్లి దేవసహాయం, ఎం. నానాదాసు.

విజయనగరం పార్లమెంటు స్థానానికి నలుగురి నామినేషన్లు

విజయనగరం, నవంబరు 20: విజయనగరం పార్లమెంటు నియోజకవర్గానికి ఈక్రింది నలుగురు సభ్యులు జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. రావుగారి పద నిశాఖపట్నంలో నామినేషనులు వేసు దాఖలుచేశారు. కాంగ్రెసు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి (సో) శ్రీకందాశమబ్రహ్మణ్యతిలక్ ((ప) కరణాకరం కృష్ణమూర్తి (స్వ) డా. భాగాపగరపు వెంకట సంజీవరావు (కాం) విజయనగర పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బొడ్డు శీతారామస్వామి (స్వ) పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బి. రామసింగ్ (సో) విజయనగరం మహారాజావారు ప్రతిపాదించారు.

గుంటూరుజిల్లాలో నామినేషన్లు

గుంటూరు,మంగళగిరి, బెల్లంకొండ ప్రతిపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల నుండి రాష్ట్రశాసనసభకు మొత్తం 40 మంది నామినేషన్లు దాఖలుచేశారు. గుంటూరు, తెనాలి, నర్సరావుపేట నియోజకవర్గాల ప్రజాసభ స్థానాలకు 18 మంది నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం యీ ఎనిమిది నియోజకవర్గాలలో 58 మంది అభ్యర్థులలో 8 మంది కాంగ్రెసు. 4 గురు కె. యం. పి. 6 గురు కృషిక్‌లోక్ 6 రామరాజ్యం 34 గురు స్వతంత్రులు.

కైకలూరు స్థానాలకు మొత్తం 10 మంది నామినేషన్లు దాఖలుచేశారు కాంగ్రెసు 1, కమ్యూనిస్టు 2, సోషలిస్టు 1, స్వతంత్రులు 6.

ఓటర్లే అభ్యర్థులను సమావేశపర్చాలి

విజయవాడ, నవంబరు 22: ఇంతమంది ఓటర్లు వున్నప్పుడు అభ్యర్థులకు ప్రచారం చేసుకోవటం కష్టమే, ఇంతమంది అభ్యర్థులు ప్రసంగించే ప్రచార సభలకు ఓటర్లంతా హాజరు కావటమూ కష్టమే కనుక గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ వుండే వోటర్లు తామే సంఘాలుగా ఏర్పడి సమావేశాలు నిర్వయించి అభ్యర్థులను సమావేశాలలో పాల్గొనవలసిందని అన్ని పార్టీల అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులను ఆహ్వానించాలి. అవిధంగా వచ్చిన అభ్యర్థులు చెప్పేవి ఓటర్లు వినటం కాక, ఓటర్లే అభ్యర్థులను ప్రశ్నలు వేయాలి. ఏ అభ్యర్థి ఏ ఓటరుకు వచ్చిన సమాధానమీయాలనుకుంటాడో. ఆ అభ్యర్థికే ఓటరు యీయాలి అనినిర్ణయించుకోవటమే లేక పద్ధతి అని గాంధీ సంఘం అభ్యర్థి గోపరాజు రామచంద్రరావుగారు సలహాయిస్తున్నారు.

మద్రాసు కౌన్సిల్ నియోజకవర్గాల ఓటర్ల పట్టికల ప్రచురణ

మద్రాసు, నవంబరు 24: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలకు దక్షిణ మదరాసు పట్టభద్రుల నియోజకవర్గము, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలోని ఓటర్ల పట్టికలు 23 వ తేదిన ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు(మద్రాసుకలక్టరు) ఆఫీసులో ప్రచురించబడినవి. క్లెయిమ్సు, ఆక్షేపణలు తెలియపరచడానికి ఆఖరు తేది డిసెంబరు 12.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలకు ఉత్తర మద్రాసు పట్టభద్రుల నియోజకవర్గము, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలోని ఓటర్ల పట్టికలు కూడా ఈరోజున ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు (మద్రాసు కలెక్టరు) ఆఫీసులో ప్రచురించబడినవి. క్లెయిమ్సు, ఆక్షేపణలు తెలియపరచడానికి ఆఖరు తేది డిసెంబరు 15.

ఆంధ్రమహాసభ అభ్యర్థులు : ఆశయాలు

కార్యదర్శి ప్రకటన

గుంటూరు, నవంబరు 21: భారతదేశాన్ని భాషా ప్రయుక్తంగా విభజిస్తానని మరి ఏయితర పార్టీకూ డా తమతెలు ఎన్నికల ప్రణాళికలలో విస్పష్టంగా తెలిపి పుండవికొరాణంచేత, తప్పనిసరి అయి ఆంధ్రమహాసభ అభ్యర్థులను పెనపెట్టేందుకు ఎన్నికలలో పోటీచేయ నిశ్చయించినదని, ఆపంధ్ర ప్రధాన కార్యదర్శి జి. వి. పున్నయ్యశాస్త్రిగారు అంటున్నారు. తమ పార్టీ చిహ్నంగా గోవుమకానీ లేపు కొరుసు కొనిపెట్టుకోమని ఎన్నికల కమిషనరును ఆర్థించారట. వారందుకు యింతవరకూ ఆమోదించని కారణంచేత, ఆంధ్రరాష్ట్ర అవతరణాన్ని ఆకాంక్షిస్తూ ఆంధ్ర మహాసభ తిరిపుపు పోటీచేయ నిశ్చయించినవారలతో మార్గాంతరం లేక స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషను దాఖలు చేశారని శాస్త్రిగారు వల్లడిచేస్తున్నారు. ఆంధ్రమహాసభ ఆలస్యంగా ఎన్నికల రంగంలోకి దిగినప్పటికీ తమ దృక్పథం కలిగిన కొద్దిమంది అయినా శాసనసభలో వుంటము నేటి ఆంధ్రరాష్ట్ర పుట్టుకకు దోహదం కల్పించినట్లు అవుతుందని, కనుక అట్టి ఆశయం ప్రకటించిన అభ్యర్థులను బలపరచ వలసిందని శాస్త్రిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొత్తం 360 స్థానాలకు 1600 నామినేషన్లు

(1 వ పేజీతరువాయి)

లిస్టు అయిన బి. పి. మండలేంకు, శ్రీ మతి కృష్ణవేణమ్మ (సోషలిస్టు) పి. కె. అత్రీ (సోషలిస్టు) శ్రీ ఎస్. హారిక్ (సోషలిస్టు) ఎస్. పతిపతి (కాంగ్రెసు) పోటీచేస్తున్నారు.

మహారాష్ట్రంలో సోషలిస్టులు 14 స్థానాలకు అభ్యర్థులను నిలుపబోతారు. ఇంకా ఇద్దరికి తోడ్పడుతున్నారు. 98 ఎసెంబ్లీ స్థానాలకు హరుగు అభ్యర్థులను నిలుపబెట్టారు. ఇంకా 27 మందికి తోడ్పడుతున్నారు.

పోలాపూరు, సతారా, కొల్హాపూరు, కొలాబా, రత్నగిరి, థాణా, యిసిక్, పశ్చిమ ఖాండేష్ జిల్లాలలో కార్మిక, కృషికపక్షము పార్లమెంటరీ స్థానాలన్నిటికి ఎసెంబ్లీ స్థానాల్లో విస్తారభాగమునకు పోటీ చేస్తున్నది. పూనాలో ఈ పార్టీ 2 స్థానాలకు పోటీ చేస్తుంది. ఇంకా యిద్దరు అభ్యర్థులకు తోడ్పడుతుంది. ఈ పార్టీ అగ్రనాయకులందరు అనగా కె. ఎమ్. జాధే, ఎస్. ఎస్. మూర్, ఆర్. కె. ఖాడిల్‌కర్, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్నారు.

గాడ్గిల్‌కు పోటీ

పూనాలో కె. ఎమ్. జాధేగారు కాంగ్రెస్ ప్రతినిధి అయిన గాడ్గిల్‌తో పోటీ చేస్తున్నారు. పూనాలో మరియొక స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరాబాయ్ మయాదేవి, శ్రీమతి శాంతిబాయ్‌మూర్ పోటీచేస్తున్నారు.

కొలబాలో కార్మిక, కర్షకపక్ష అభ్యర్థి అయిన ఆర్. బి. రాట్ గారున్నూ, సోషలిస్టయిన ఖైస్కికరున్నూ శ్రీ పి. డి. దేశముఖ్ గారితో పోటీచేస్తున్నారు. రత్నగిరిలో సోషలిస్టుపార్టీ అభ్యర్థులకున్నూ కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఎమ్. డి. జోషీ గారికిన్నీ పోటీ జరుగుతుంది.

సబర్‌కంథా పార్లమెంటరీ నియోజకవర్గంలో భారతీయప్రభుత్వమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గారితో యిద్దరు పోటీచేస్తున్నారు. మహారాష్ట్రలో ఖండూభాయ్ దేశాయి పోటీగా తులసీదాస్ కిలాచంద్ నిలుస్తున్నారు.

బ్రోచ్ నుంచి యిరుగా దక్షిణపార్శ్వ కాంగ్రెసు స్థానానికి మిస్ మణిబెన్ పటేల్ (కాంగ్రెసు) జనస్కంధనికాంగ్రెసుమనుండి శ్రీ. జి. పెహాతా (సోషలిస్టు) పోటీ చేస్తున్నారు. మిరాజ్ దక్షిణాయి స్థానానికి అతని పిన తండ్రి కుమారుడు అనిల్ దేశాయ్ పోటీచేస్తున్నారు.

బొంబాయి కర్ణాటకజిల్లాలలో కాంగ్రెసు అన్నిస్థానాలకు అభ్యర్థులనునిలుపకపోయింది. బీజపూర్, ధార్వార్, బెల్గాం జిల్లాలలో కె. ఎం. పి. పార్టీవారున్నూ, కర్ణాటక ఏకీకరణ పక్షంవారున్నూ అన్నిస్థానాలకు అభ్యర్థులను నిలుపబెట్టారు. కార్వార్‌లో ప్రజాసభ స్థానానికి దివకరరావ్ దేశాయి జోకిమ్‌ఆల్వాతో పోటీచేస్తున్నారు. ఈ పక్షంవారు 14 ఎసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్నారు. బిజపూరులో వారు పోటీచేయడంలేదు. బిజపూరు, ఉత్తర కన్నడాలలోమాత్రము కమ్యూనిస్టులు తమఅభ్యర్థులనునిలుపబెట్టారు. షెడ్యూలు తెగలవారు ఫెడరేషను, భారతీయ జనసంఘము, కార్మిక కర్షకపక్షము, ఫార్వర్డుబ్లాకు కూడా పోటీ చేస్తున్నది.

కొర్బరినూనెపై దిగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, నవంబరు 24: ఆవనూనెపై ఎగుమతి సుంకాన్ని భారతప్రభుత్వం 8 అణాలనుంచి 8 అణాలకు తగ్గించడానికి నిర్ణయించింది. కొర్బరి నూనెపై దిగుమతి సుంకాన్నికూడా 31¼%కు (విలువనుబట్టి) తగ్గించడానికిప్రభుత్వం సంకల్పించింది. ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి వస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

కాశీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవి

కాశీ, నవంబరు 24: కాశీ హిందూ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ ఎన్నుకునే నిమిత్తం ముగ్గురి పేర్లుగల ఒక జాబితాను డా॥ రాజేంద్రప్రసాద్‌కు విశ్వవిద్యాలయం కార్యవర్గం సమర్పించింది. ఈ ముగ్గురి పేర్లు: 1. డా॥ పి. పరిణ 2 ఆచార్య సత్యేంద్రదేవ్ 3. పండిట్ గోవిందమాళవ్యా కాశీ విశ్వవిద్యాలయ నూత్న చట్టాన్ని అనుసరించి కార్యవర్గ సభ్యులు నేడు ఈ జాబితానువోట్లద్వారా రాతియారుజేశారు.

ఆంధ్రదేశ